తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
01-05-2024
బుధవారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 253 | పేజీలు : 8 | వెల : 4
jayabherinews



జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889
JB జయభేరి




## పాకిస్తాన్ కే ముందు చెప్పాం..

- అంతా ఫేస్ టు ఫేస్
- బాలాకోట్ వైమానిక దాడి
- 'పాకిస్తాన్ కు చెప్పిన తరువాతే ప్రపంచానికి తెలియజేశాం'- ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ

ఉగ్రవాదంపై పోరు విషయంలో భారత్ ఎంత దూరమైనా వెళ్లగలదని నిరూపించిన బాలాకోట్ వైమానిక దాడుల గురించి మరో రహస్యాన్ని ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడించారు. 2019 లో పాకిస్తాన్ భూభాగంపై భారత్ నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్స్ ప్రపంచాన్ని నివ్వెరపరిచాయి.

...మిగతాది 2 లో

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫైర్
- ముదురుతున్న మాటల యుద్ధం
- రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ
- కాంగ్రెస్ సోషల్ మీడియాకు దిల్లీ పోలీసులు నోటీసులు
- రిజర్వేషన్ల రద్దుపై రేవంత్ ప్రమాణానికి సిద్ధామా? : బండి సంజయ్

# పదేళ్లలో తెలంగాణకు మోడీ ఇచ్చింది.. గాడిద గుడ్డు




**జయభేరి, కరీంనగర్, ఏప్రిల్ 30:**

పదేళ్లలో తెలంగాణకు మోడీ ఇచ్చింది.. గాడిద గుడ్డు అని సిఎం రేవంత్ రెడ్డి ఫైరయ్యారు. అధికారం కోసం బిజెపి..రాముడిని కూడా వదలటం లేదని విమర్శించారు. కళ్యాణం జరగకముందే అక్షింతలు పంచి... శ్రీరాముడిని అవమానించారని బిజెపిపై నిప్పులు చెరిగారు. కరీంనగర్ లో ఏర్పాటు చేసిన సభలో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. పదేళ్లలో కరీంనగర్ గడ్డకు బండి సంజయ్ చేసింది ఏం లేదన్నారు.పార్లమెంట్ సాక్షిగా మోడీ.. తెలంగాణ ఏర్పాటును అవమానించారు. మోడీ తెలంగాణ తల్లిని అవమానిస్తుంటే.. బండి సంజయ్ చూస్తూ ఉండిపోయాడని మండిపడ్డారు.

...మిగతాది 2 లో


VIJAYARATNA HIGH SCHOOL
(Recognised by Govt. of T.S.)
*The Staff & Management Congratulate the students on their success.*
SSC-2024 RESULTS ANALYSIS

| | | |
|---|---|---|
| C.G.P.A | 10/10 | 45 STUDENTS |
| C.G.P.A | 9.8 | 30 STUDENTS |
| C.G.P.A | 9.7 | 23 STUDENTS |
| C.G.P.A | 9.5 | 07 STUDENTS |
| C.G.P.A | 9.3 | 22 STUDENTS |
| C.G.P.A | 9.2 | 19 STUDENTS |
| C.G.P.A | 9.0 | 15 STUDENTS |
| C.G.P.A | 9.0 and above | 161 |


## మాధవీలతకు వ్యూస్.. ఓట్లుగా మారతాయా..?

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 30:**



తెలంగాణలో అన్ని లోక్సభ నియోజకవర్గాల కంటే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది మాత్రం హైదరాబాద్ లోక్సభ నియోజకవర్గమే. ఎందుకంటే ఇందుకు ప్రత్యేక కారణాలున్నాయి. ఒకరు ముస్లింపార్టీకి చెందిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ పోటీ చేస్తుండగా, ఆయనపై రూపంలోనూ, భాష్యంలోనూ హిందుత్వాన్ని కనపరుస్తున్న కొంపెల్ల మాధవీలత బీజేపీ నుంచి బరిలోకి దిగుతుంది. కొంపెల్ల మాధవీలత ఎంపికే అనూహ్యంగా జరిగింది. ఎందుకంటే ఆమె బీజేపీలో ఉన్నట్లు ఎప్పుడూ కనిపించలేదు. పార్టీ కార్యక్రమాలలో కూడా ఆమె ఎక్కడా కన పడలేదు. అసలు పార్టీ సభ్యత్వం ఉందో కూడా తెలీని పరిస్థితుల్లో కొంపెల్ల మాధవీలతను బీజేపీ తమ పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. కొంపెల్ల మాధవీలత ఎంపిక ఆషామాషీగా జరగలేదు. ఆమె హైదరాబాద్ లో పేరెన్నికగన్న విరంచి ఆసుపత్రి అధినేత సతీమణి. డబ్బుకు కొదవలేదు. మంచి మాటకారి. మొన్నటి వరకూ కొంపెల్ల మాధవీలత అంటే ఎవరికీ తెలియదు. కానీ కొన్ని నెలల నుంచి సోషల్ మీడియాలో ఆమె వీడియోలు వైరల్ అవుతున్నాయి. హిందుత్వ గురించి ఆమె చెప్పే విధానం అందరినీ ఆకట్టుకుంటుంది. పక్కా హిందుత్వ వాదిగా ఆమె స్క్రీన్ పై కనపడుతుండటం కూడా కొంత కలసి వచ్చిందనే

...మిగతాది 2 లో

## మేడ్చల్ మల్కాజ్గిరి ఎవరి సొంతం..!?

2 లో



## అమ్మాయిలు అదుర్స్

- తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదల
- టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదు
- బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత
- బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత
- 3,927 స్కూల్లో 100 శాతం ఉత్తీర్ణత
- 98.65 శాతం ఉత్తీర్ణతతో నిర్మల్ జిల్లా మొదటి స్థానం
- 65.10 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో వికారాబాద్ జిల్లా
- గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది

...మిగతాది 2 లో



## ఇక ఇంటర్ లోనూ.. ఆన్ లైన్ అడ్మిషన్లు..?

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 30:**

డిగ్రీ తరహాలో ఇం టర్లోనూ ఆన్లైన్ ప్రవేశాలు చేపట్టేలా ఇంటర్ బో ర్డు కసరత్తు చేస్తోంది. దోస్త్ ద్వారా డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలు నిర్వహిస్తున్నట్లుగానే జూనియర్ కళాశాలల్లో కూడా ఆన్లైన్ విధానంలో ప్రవేశాలు చేపడతామని అధికారులు కొన్నేళ్లుగా చెబుతున్నా, వివిధ కారణాలతో వాయిదా పడుతూనే వస్తోంది. ప్ర స్తు తం రాష్ట్ర ఇంటర్ బోర్డ్ సర్వీసులు ఎక్కువగా ఆన్లైన్లోనే నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అందించే సే వలతో పాటు ప్రైవేట్ కళాశాలలకు అనుబంధ గు ర్తింపు ప్రక్రియ

...మిగతాది 2 లో

## పేకాట స్థావరంపై దాడి

- మహిళ సహా 11 మంది అరెస్టు



**జయభేరి, శేరిలింగంపల్లి:**

రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలోని మణికొండ లో పేకాట స్థావరం పై సైబరాబాద్ ఎస్ఓటీ పోలీసులు దాడులు నిర్వహించింది. పేకాట ఆడుతున్న ఓ మహిళతో పాటు 13మందిని అదుపులోకి తీసుకున్నారు. అరవై వేలకు పైగా నగదుతో పాటు 12ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

## అందరి చూపు హస్తం వైపే..!

4 లో

▸▸ మొదటిపేజీ తరువాయి

## పదేళ్లలో తెలంగాణకు మోడీ ఇచ్చింది.. గాడిద గుడ్డు

ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయం రిజర్వేషన్ల చుట్టూ తిరుగుతుంది. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ చీఫ్, సీఎం రేవంత్ రెడ్డి తెర పైకి తెచ్చిన " దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు " అనే అంశం దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే హిందువుల ఆస్తులను లాక్కుని ముస్లింలకు పంచి పెడుతుందని మోదీ చేసిన వ్యాఖ్యలకు......కౌంటర్ ఎటాక్ గా సీఎం రేవంత్ రెడ్డి రిజర్వేషన్ల అంశాన్ని లేవనెత్తారు. ఈసారి మోదీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు ఎత్తేస్తుందని రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. దీంతో తెలంగాణతో పాటు దేశ వ్యాప్తంగా ఈ అంశం కాంగ్రెస్ కు ప్రచార అస్త్రంగా మారింది. రిజర్వేషన్లు రద్దు చేయడానికే మోదీ 376 సీట్లను అడుగుతున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ స్టార్ కంపైనర్ గా కొనసాగుతున్న రేవంత్ రెడ్డి లేవనెత్తిన ఈ అంశం..... కాంగ్రెస్ అగ్రనేతలను ఆకర్షించడంతో వారు కూడా ఇదే అంశాన్ని ప్రస్తావిస్తున్నారు. పాంచ్ న్యాయ్ పేరిట కాంగ్రెస్ విడుదల చేసిన మేనిఫెస్టోను సైతం పక్కకు పెట్టి.... ఈ అంశాన్ని ప్రచార అస్త్రంగా వాడుతున్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓట్లకు భారీగా గండి పడే అవకాశం ఉందని...అప్రమత్తమై కేంద్ర హోంమంత్రి అమిత్ షా రంగంలోకి దిగారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు తిరిగి గట్టి కౌంటర్ ఇవ్వడంలో రాష్ట్ర బీజేపీ నేతలు విఫలం అయ్యారని అందుకే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ కు ప్లస్ అయ్యే అవకాశం ఉందని ఓ అంచనాకు వచ్చారు. దీంతో రాష్ట్ర బీజేపీ నేతలకు అమిత్ షా క్లాస్ ఇచ్చినట్టుగా సమాచారం. నష్టనివారణ చర్యల్లో భాగంగా.. కాంగ్రెస్ పార్టీ నేతలు అమిత్ షా వీడియోను మార్ఫింగ్ చేశారని, ఒరిజినల్ వీడియో వేరని ఓ వీడియోను బయటపెట్టారు. దీంతో సోమవారం సాయంత్రం దిల్లీ పోలీసులు హైదరాబాద్ లోని గాంధీ భవన్ కు చేరుకుని కాంగ్రెస్ సోషల్ మీడియా విభాగానికి సీఆర్పీసీ 91 కింద నోటీసులు జారీ చేశారు. మే 1న దిల్లీలో విచారణకు హాజరు కావాల్సిందిగా పేర్కొన్నారు. కాగా దీనిపై పీసీసీ లీగల్ సెల్ ఇన్ ఛార్జ్ రామచంద్రా రెడ్డి స్పందించారు. వివరణ ఇచ్చేందుకు 15 రోజుల సమయం కావాలని కోరినట్లు ఆయన వెల్లడించారు.

కేంద్రంలో మళ్లీ బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల రద్దు అని ఆరోపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి , కేటీఆర్ వ్యాఖ్యలను బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ తప్పు బట్టారు. ఓడిపోతామనే భయంతోనే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు బీజేపీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. రెండు పార్టీలు కుమ్మక్కై ఒకే స్వరాన్ని వినిపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని సంజయ్ ఆరోపించారు. బీజేపీ యథావిథంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లను కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇదే విషయంపై తాను ప్రమాణనికి సిద్ధంగా ఉన్నానని, సీఎం రేవంత్ ప్రమాణానికి సిద్దంగా ఉన్నారా? అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు.

## పాకిస్తాన్ కే ముందు చెప్పాం..

పుల్వామా దాడికి ప్రతీకారంగా భారత్ పాకిస్తాన్ భూభాగంపై నిర్వహించిన సర్జికల్ స్ట్రైక్స్ ఉగ్రవాదంపై భారత్ వైఖరిని సుస్పష్టం చేశాయి. అదే విషయాన్ని ప్రధాని మోదీ ఇటీవలి ఎన్నికల ప్రచార సభల్లో పదేపదే చెబుతున్నారు. ఉగ్రవాదం విషయానికి వస్తే, ప్రత్యర్థుల ఇళ్లల్లోకి వెళ్లి మరీ హతమారుస్తామని ఆయన హెచ్చరిస్తున్నారు. అయితే, 2019 లో జరిగిన బాలకోట్ వైమానిక దాడుల గురించి మరో విషయాన్ని ప్రధాని మోదీ మంగళవారం ఎన్నికల ప్రచార సభలో వెల్లడించారు. బాలాకోట్ వైమానిక దాడుల గురించి భారత్ లోని మీడియాకు తెలియక ముందే పాక్ కు సమాచారం ఇచ్చానని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ''ఆ రాత్రి సర్జికల్ స్ట్రైక్స్ అనంతరం వైమానిక దాడుల గురించి మీడియాకు తెలియజేయాలని నేను సైనిక బలగాలను కోరాను. అయితే, ఆ దాడుల గురించి, శత్రువులకు జరిగిన నష్టం గురించి ముందుగా పాకిస్తాన్ కు తెలియజేయాలని నేను భావించాను. అందువల్ల మీడియాకు చెప్పే విషయాన్ని వాయిదా వేయాలని సైనిక బలగాలను కోరాను'' అని ఆయన చెప్పారు. భారత్ నుంచి వెళ్లిన కాల్స్ కు పాకిస్తాన్ సమాధానమివ్వలేదని, దాంతో, మర్నాడు వాళ్లు అందుబాటులోకి వచ్చిన తరువాత, వారికి బాలాకోట్ దాడుల విషయం చెప్పానని ప్రధాని వెల్లడించారు. ఆ తరువాతే సైనిక బలగాలు మీడియాకు ఈ సర్జికల్ స్ట్రైక్స్ విషయాన్ని వెల్లడించాయని ప్రధాని తెలిపారు.

వెనుక నుంచి దాడి చేయడంపై, వెన్నుపోటు పొడవడంపై తనకు నమ్మకం లేదని, నేరుగా ముఖాముఖి పోరుకే తాను మొగ్గు చూపుతానని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. కర్ణాటకలోని బాగల్ కోట్ లో జరిగిన లోక్ సభ ఎన్నికల ర్యాలీలో ఆయన ప్రసంగించారు. 'ఇది నయా భారత్ (న్యూ ఇండియా), ఘర్ మే ఘూస్ కర్ కే మారేగా (శత్రువు ఇంట్లోకి దూరి చంపుతాం)' అని చొరబాటుదారులను ప్రధాని హెచ్చరించారు. పుణెలో జరిగిన మరో ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడుతూ 26/11 ముంబై దాడుల నిందను పవిత్ర కాషాయంపై మోపేందుకు కాంగ్రెస్ ప్రయత్నించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. నవంబర్ 26, 2008న పాకిస్థాన్ కు చెందిన ఉగ్రవాద సంస్థ లష్కరే తోయిబాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో దాడులకు పాల్పడ్డారు. ఈ ఉగ్రదాడిలో 166 మంది మృతి చెందగా, 300 మందికి పైగా గాయపడ్డారు. 2019 ఫిబ్రవరి 14న 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ జవాన్లను పొట్టనబెట్టుకున్న పుల్వామా ఆత్మాహుతి దాడికి భారత్ ప్రతీకారంగా.. పాక్ లోని జైషే మహ్మద్ ఉగ్రవాద స్థావరంపై భారత్ వైమానిక దాడులు జరిపింది. పుల్వామా దాడి జరిగిన పన్నెండు రోజుల తరువాత, ఐఏఎఫ్ యొక్క మిరాజ్ యుద్ధ విమానాలు బాలాకోట్ లోని మూడు శత్రు శిబిరాలపై దాడి చేశాయి. ఇజ్రాయెల్ కు చెందిన ఐదు స్పైస్ 2000 బాంబులు అక్కడి ఉగ్రవాద శిక్షణ శిబిరాలను నేలమట్టం చేశాయి. ఈ దాడిలో పదుల సంఖ్యలో ఉగ్రవాదులు హతమైనట్లు సమాచారం.

## అమ్మాయిలు అదుర్స్

తెలంగాణ పదో తరగతి వార్షిక పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మంగళవారం ఉదయం 11 గంటలకు బషీర్బాగ్లోని ఎస్సీఈఆర్టీ కార్యాలయంలో విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం పది ఫలితాలను విడుదల చేశారు. టెన్త్ ఫలితాల్లో 91.31 ఉత్తీర్ణత శాతం నమోదైంది. బాలికలు 93.23 శాతం ఉత్తీర్ణత, బాలురు 89.42 శాతం ఉత్తీర్ణత సాధించారు. 3,927 స్కూళ్లో 100 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఆరు స్కూళ్లో జీరో ఉత్తీర్ణత శాతం నమోదైంది. గతేడాది 89.60 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ ఏడాది 91.31 శాతానికి పెరిగింది. మొత్తం 5,05,813 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 4,91,862 మంది విద్యార్థులు పాస్ అయ్యారు.ఈ ఏడాది టెన్త్ వార్షిక పరీక్షలను మార్చి 18 నుంచి ఏప్రిల్ 2 వరకు నిర్వహించారు. వీటికి 5,08, 385 విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 2,57,952 మంది బాలురు, 2,50,433 మంది బాలికలు ఉన్నారు. 99.09 శాతం ఉత్తీర్ణతతో నిర్మల్ జిల్లా మొదటి స్థానం, 98.65 శాతం ఉత్తీర్ణతతో సిద్దిపేట రెండో స్థానం. 98.27 శాతం ఉత్తీర్ణతతో సిరిసిల్ల జిల్లా మూడో స్థానంలో ఉంది. వికారాబాద్ జిల్లా 65.10 శాతం ఉత్తీర్ణతతో చివరి స్థానంలో ఉంది.

## భోజనం బాగోలేదని భార్యను కొట్టిం చంపిన భర్త

✍ జయభేరి, హైదరాబాద్ ఏప్రిల్ 30:

మేడ్చల్ జిల్లా బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం దారుణం చోటుచేసుకుంది. భోజనం బాగోలేదని భార్యను భర్త కొట్టిం చంపాడు. నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలోని ప్రగతి బిల్డింగ్ వద్ద మధ్య ప్రదేశ్ కు చెందిన భార్య భర్తలు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వంట బాగోలేదని భార్య రవినాదూబే(26)ని భర్త ఇటుకతో కొట్టాడు. తలకు బలమైన గాయాలు కావడంతో భార్య ఘటనా స్థలంలోనే చనిపోయింది. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# మేడ్చల్ మల్కాజ్గిరి ఎవరి సొంతం..!?

## బిజెపి పార్టీలో క్రాస్ ఓటింగ్ కాంగ్రెస్ కు కలిసి వస్తుంద..!?



- మేడ్చల్ మల్కాజిగిరి పార్లమెంటు స్థానాన్ని దక్కించుకోవాలని కాంగ్రెస్ పక్క పదక వ్యూహ రచన...
- కేంద్రంలో మోడీ గ్రాఫ్ తగ్గుతుందన్న భయం !
- మెజారిటీ కాదు కదా.... బీజేపీ గెలిస్తే చాలు.. అనుకునే అంతగా ఆ.. పార్టీ కేడర్లు...
- సందులో సడే మీయలాగా బిఆర్ఎస్ పార్టీ...
- అధికారం ఉన్నప్పుడు కలవలేదు కానీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎందుకు ఈ దొంగ కన్నీరు......!?

**మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గం లో పార్లమెంట్ అభ్యర్థిగా ఈటల రాజేందర్ బిజెపి పార్టీ నుంచి ప్రచారం ప్రారంభించినప్పటికీ బలుపును చూసి వాపు అనుకున్నట్టుగా ఉంది అని సొంత పార్టీలోనే లుకలుకలు వినిపిస్తున్నాయి... ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి లో బిజెపి పార్టీ విజయ అవకాశాలపై 'జయభేరి' కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ రాజకీయ సమగ్ర విశ్లేషణ...**

✍ జయభేరి, హైదరాబాద్ :

నిజానికి పది సంవత్సరాలు మోడీ బిజెపి పార్టీని ఎత్తుకు తీసుకెళ్లాడా లేదా అధః పాతాళానికి నెట్టేసాడా అని ఆలోచిస్తే దేశంలో ఆయా రాష్ట్రాల్లో బిజెపి రాజకీయ పరిస్థితి చూస్తే దిగజారి పోతుంది అని చెప్పడానికి ఇలాంటి సందేహం లేదు. ఎందుకంటే గతంలో మాదిరిగా ఇక్కడ మోడీ కి సౌత్ ఇండియన్ లో ఆదరణ తగ్గుతుంది అని గణాంకాలు చెప్పకనే చెబుతున్నాయి.. నిజానికి ఒక ప్రధానమంత్రి పది సంవత్సరాలు పరిపాలించినప్పటికీ దేశంలో ఎలాంటి మార్పు రాలేదని కేవలం ప్రజల అవసరాలు కనీస అవసరాలు రేట్లు కొండెక్కిపోయాయని ఇప్పటికే బీజేపీపై దుమ్మెత్తి పోసే స్థితిలో రాష్ట్రాలలో ఆయన నియోజకవర్గాలలో బిజెపి పార్టీకి ఒక మైనస్ గా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇక మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం లో ఈటెల రాజేందర్ టిఆర్ఎస్ పార్టీలో ఉన్నప్పుడు కాస్త కూస్తా అభిమానం నిజాయితీ నిజంగా కనిపించేది. కానీ బిజెపిలోకి వచ్చిన తరువాత కమ్యూనిస్టు పార్టీలో నుంచి పుట్టిన వానిగా జైశ్రీరామ్ అని ఈటల రాజేందర్ అంటుంటే రాజకీయాల్లో రాజకీయ చర్చా రసాభాసగా మారుతుంది.

ఎందుకంటే కమ్యూనిస్టు భావజాలంతో పెరిగిన ఈటెల రాజేందర్ బిజెపిలో ఒక మతతత్వ పార్టీ అని చెప్పగానే చెప్పుకుంటున్న ఆ పార్టీలో మనకగలడా!? ఇక పోటీ చేసిన రెండు చోట్ల ఈటెల రాజేందర్ ఓటమిపాలు అయ్యాడు కదా!?

నిజమే ఈటల గురి తప్పుతోంది అని చెప్పడానికి గతంలో రెండు చోట్ల పోటీ చేసి ఓటమిని చవిచూశాడు. అది చాలదన్నట్టు తగదునమ్మా అని చెప్పి మల్కాజ్గిరి మేడ్చల్ నియోజకవర్గం పార్లమెంటు అభ్యర్థిగా బిజెపి పార్టీ ఒక బలి పశువులు చేసిందని ఆయా రాజకీయ చర్చ వేదికలు పార్టీ కార్యకర్తల్లో గుసగుసలు బాగానే వినిపిస్తున్నాయి. బిజెపి పార్టీలోని బడబడా నేతలు తెలుగువారు కాకపోవడం ఒక సమస్యగా ఏర్పడితే ఇంకో వైపు బీజేపీ పార్టీ సౌత్ లో పూర్తిగా మోడీ రాజకీయం అసహ్యించుకునేలా మారిపోతుంది అని చెప్పడానికి ఆయన గ్రాఫ్ తగ్గిపోవడమే ఇందుకు ప్రధాన కారణం.

**మోడీ ప్రసంగాలపై ఆరా తీస్తే పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా నిలబడ్డ వాళ్ళ గుండెలు కూడా అనుమానాలు రేకెత్తించేలా ఉన్నాయి. ఎందుకంటే బిజెపి పార్టీ ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థలు గా పని చేసే క్రమంలో ఆర్ఎస్ఎస్ అధినేత చేసిన కామెంట్లు ఇప్పుడు పెను సంచలనాలు రేపుతున్నాయి... రిజర్వేషన్ సిస్టం కొనసాగుతుంది అని చెప్పి ఆర్ఎస్ఎస్ అధినేత చెప్పడం మోదీపై గ్రాఫ్ తగ్గిపోవడానికి ప్రధాన కారణమే అని రాజకీయ చర్చ వేదికలో గట్టిగా వినిపిస్తోంది.. కార్పొరేట్ సంస్థలకు మోదీ పచ్చ జెండా చూపి పేద ప్రజలపై పెను భారాన్ని మోపిన ఘనత కూడా మోడీకే చెందుతుంది అని సాధారణ ప్రజలు కూడా ఆయా రాష్ట్రాల్లో ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ రాష్ట్రంలో మేడ్చల్ మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం అభ్యర్థిగా వస్తున్న బిజెపి పార్టీ ఈటెల రాజేందర్ కు గట్టి సెగ తలిగే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది...**

**పాపం ఈటెల రాజేందర్ బిజెపి పార్టీలో మనసు ఒప్పుకోకపోయినా పార్టీ సిద్ధాంతాలను భుజాన ఎత్తుకొని ఆయన సిద్ధాంతాలను తుంగలోకి తొక్కేశాడు... ఒకప్పటి ఈటెల రాజేందర్ కాదు ఇప్పుడు బీజేపీ పార్టీ ఈటల రాజేందర్ గా ఎక్కువగా ఓటములను చవిచూస్తూ చేసేదేం లేక పార్టీ చెప్పిన పనులన్నీ చేస్తూ బలిపశువుగా మారిపోతున్నాడు అని మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గంలో సాధారణ కార్యకర్త బిజెపి పార్టీ అభిమానులే బహిర్గతంగా చెబుతున్నారు. మరి ఈటెల రాజేందర్ కు ఎందుకు ఇది అర్థం కావట్లేదు ఆయనకే తెలియాలి.** బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థిగా ఈటెల రాజేందర్ మేడ్చల్ మల్కాజ్గిరి నియోజకవర్గం లో ప్రచార కొనసాగిస్తున్నప్పటికీ ఆయనను తప్పుదోవ పట్టించే వాళ్ళే ముందు వరుసలో నడవడం ఆయనను అమితంగా ప్రేమించే వాళ్లను పట్టించుకోకపోవడం విరసి బిజెపి పార్టీ పతనానికి మేడ్చల్ మల్కాజిగిరిలో ప్రధాన కారణంగా మారబోతోంది.. ఇక ఇదే అదనుగా తీసుకున్న తెలంగాణ రాష్ట్రంలో అధికార పార్టీగా చలమనే అవుతున్న కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్గిరి లో శరవేగంగా దూసుకుపోతూ సంక్షేమ పథకాలను మరింతగా ప్రజలకు అందించేందుకు అవకాశం ఇవ్వాలని అడుగుతుండడం ఆ ధాటికి బిజెపి పార్టీ చెప్పేదేం లేక చేసేదేం లేక కొంతమంది మాటలను పట్టుకునే బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ ముందుకు వెళుతుండడం ఇక్కడ మైనస్ గా కనిపిస్తోంది.

**సందులో సడే మీయలాగా టిఆర్ఎస్ పార్టీ నుంచి ప్రచారం గట్టిగా వినిపిస్తున్న కొట్టుకపోయే పార్టీకి ఈ ప్రచారం ఎందుకు అనే రీతిలో మేడ్చల్ మల్కాజ్గిరి లో ఆ పార్టీకి సంబంధించిన క్యాడర్ పైపైకే కనిపిస్తున్నారు కానీ లోపల కాంగ్రెస్కే సపోర్ట్ చేస్తాం అనే రీతిలో కనిపిస్తున్నారు. ఎవరిని పలకరించిన లోపల ఒక మాట బయటికి ఒక మాట... ఓటరు చాలా తెలివిగా ప్రవర్తిస్తున్నారు. మొత్తానికి మేడ్చల్ మల్కాజ్గిరి లో బిజెపి పార్టీ అయ్యో పాపం అనక తప్పదేమో అనేలా పలు అనుమానాలకు తావిస్తోంది. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు మేడ్చల్ మల్కాజ్గిరి లో అభ్యర్థిగా ఎవరని ఎన్నుకోవాలో ఇప్పటికే నిర్ణయించుకున్నట్టు సమాచారం.** గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందిన ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ప్రధానంగా ఇదే నియోజకవర్గం పార్లమెంటు స్థానంపై పాగా వేశారు...

ఉచ్ఛ స్థితిలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ అగాధపాతంలోకి నెట్టబడుతున్నట్టుగా కనిపిస్తోంది ఈ నియోజకవర్గంలో.... ఇక ప్రధానంగా గెలుపు సాధిస్తాం అంటున్న కాంగ్రెస్ పార్టీకి అన్నీ అవకాశాలు కలిసి వస్తున్న నేపథ్యంలో బిజెపి పార్టీలోని క్రాస్ ఓటింగ్ కాంగ్రెస్కు కలిసి వస్తుందనేది ముమ్మాటికి నిజంలా కనిపిస్తోంది...



✍ కడారి శ్రీనివాస్
కాలమిస్ట్, సీనియర్ జర్నలిస్ట్, కవి, రచయిత గాయకులు, సామాజిక ఉద్యమకారులు

## ఇక ఇంటర్ లోనూ..

కూడా ఆన్లైన్ విధానంలోనే చేపడుతున్నారు. కానీ ప్రధానమైన ప్రవేశాలు సైతం ఆన్లైన్లో చేపట్టే అంశాన్ని పరిశీలిస్తున్నామని ఇటీవల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు. డిగ్రీ తరహాలో ఇంటర్లో కూడా ఆన్లైన్ ప్ర వేశాలు చేపడితే కళాశాలలఫీజులు వెబ్సైట్లో పొం దుపరచాల్సి ఉంటుంది. దాంతో ఆయా కళాశాలల ఆదాయ, వ్యయాలకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో న్యా యపరమైన అంశాలను, ఇతర అంశాలను పూర్తిగా పరిశీలించి జూనియర్ కాలేజీల్లోనూ ఆన్లైన్ ప్రవేశాలు చేపట్టే విధంగా విద్యాశాఖ కసరత్తు చేస్తోంది.జూనియర్ కళాశాలల్లో విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్న పట్టించుకునే నాథుడే లేకుండా పోయారు. ఇంటర్ కోర్సుల ఫీజుల నియంత్రణకు ఇప్పటివరకు ఎలాంటి విధానం లేకపోవడంతో యాజమాన్యాలే ఫీజులు ఖారారు చేసుకుంటున్నాయి. అధిక ఫీజులు వసూలు చేసే కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకున్న దాఖలాలు మాత్రం ఇప్పటివరకు లేవు. దేశంలోనే చాలా రాష్ట్రాల కంటే తెలంగాణ, ఎపి రాష్ట్రాలలోని కార్పోరేట్ జూనియర్ కళాశాలల్లో ఫీజులు అత్యధికంగా ఉన్నాయని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. ప్రైవేట్ జూనియర్ కళాశాలల్లో ఆదాయ, వ్యయాలకు అనుగుణంగా ఫీజులు ఉండాలి. కానీ ప్రైవేట్ కళాశాలల ఫీజుల్లో ఆదాయానికి, వ్యయానికి ఏమాత్రం పొంతన ఉండటం లేదు. ఆదాయంలో సగం కూడా వ్యయం ఉండటం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఐఐటి, జెఇఇ, నీట్ , ఎంసెట్ కోచింగ్ వంటి వివిధ రకాల పేర్లతో ఒక్కో విద్యార్థి నుంచి సుమారు రూ.లక్ష నుంచి రూ.3 లక్షల వరకు కూడా ఫీజులు వసూలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రైవేట్ కళాశాలలకు అనుబంధ గుర్తింపు ప్రక్రియ ఆన్లైన్ ద్వారా నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫీజుల వసూలు ప్రక్రియ కూడా ఆన్లైన్ ద్వారా చేపట్టే అంశాన్ని అధికారులు పరిశీలిస్తున్నట్లు సమాచారం. దాంతో ఆయా కళాశాలల ఆదాయ, వ్యయాలకు అనుగుణంగా ఫీజులు నిర్ణయించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడుతున్నారు.

## మాధవీలతకు వ్యూస్..

అంటున్నారు. అందుకే మరో విషయాన్ని ఆలోచించకుండా బీజేపీ కేంద్ర నాయకత్వం కొంపెల్ల మాధవీలత ను హైదరాబాద్ బీజేపీ అభ్యర్థిగా ఎంపిక చేసిందన్న కామెంట్స్ కూడా పార్టీలోనే వినపడుతున్నాయి. నిజానికి అసదుద్దీన్ ఒవైసీని పాతబస్తీలో ఎదుర్కొనడం అంత ఆషామాషీ కాదు. 1984 నుంచి 2004 మధ్య ఎంఐఎం అధినేత సుల్తాన్ సలావుద్దీన్ ఒవైసీ ఆరు సార్లు ఎంపీగా అక్కడ గెలిచారు. ఆ తర్వాత 2004 నుంచి నాలుగు ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ ఇక్కడ జెండా పాతేశారు. పాతబస్తీలో గెలుపు అంటే అంత సులువు కాదు. ఇప్పటికే పాతబస్తీలో అనేక దొంగ ఓట్లను తొలగించడంలో కొంత వరకూ సక్సెస్ అయ్యారని బీజేపీ వర్గాలు ఒకింత సంతోషంగా ఉన్నాయి. దొంగ ఓట్ల తోనే ఎప్పుడూ గెలుస్తారని బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు. కానీ అసద్ భాయ్ ను ఓడించడం అంటే మాటలు కాదు. కానీ కొంపెల్ల మాధవీలత కు తొలి జాబితాలోనే సీటు దక్కడం చర్చనీయాంశంగా మారింది. మాధవీలత పుట్టింది పాతబస్తీలోనైనా ఆమె గెలవగల సత్తా ఉందా? అన్నదే ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. వేషధారణ చూసి ఆమెను తక్కువగా కూడా అంచనా వేయలేం. సోషల్ మీడియాలో వ్యూస్ వచ్చాయని ఓట్లు పడతాయా? అంటే ఆ ప్రశ్నకు సమాధానం మాత్రం దొరకదు. కానీ కొంపెల్ల మాధవీలత మాత్రం తాను పోటీలో ఉన్నానని మాత్రం బాహ్య ప్రపంచానికి చెబుతున్నారు. అసద్ ను నిజంగా ఓడించగలిగితే మాధవీ లత రికార్డుకు ఎక్కుతారు. అంతేకాదు దేశంలోనే జెయింట్ కిల్లర్ గా నిలుస్తారనడంలో సందేహం లేదు. కానీ అది సాధ్యం కావడానికి మాత్రం అవకాశాలు చాలా స్వల్పంగా ఉన్నాయంటున్నారు విశ్లేషకులు. మరి కొంపెల్ల మాధవీలత ఏ మేరకు ఓట్లు సాధిస్తారన్నది చూడాల్సి ఉంది.

## విజయరత్న విజయ దుందుభి

✍ జయభేరి, మేడిపల్లి :

ఈ సంవత్సరం పదో తరగతి ఫలితాలలో విజయరత్న విద్యార్థులు తమదైన రీతిలో విజయ దుందుభి మ్రోగిస్తూ... అఖండ ఫలితాలను సాధించారు. విద్యార్థులు ఏ మాత్రం పట్టు విడవకుండా ఉత్తమ ఫలితాలవైపు తమ దృష్టి సారించి విజయకేతనం ఎగురవేశారు. పదో తరగతి ఫలితాలలో 45 మంది విద్యార్థులు 10 కి 10 జిపిఎ సాధించి... మేడిపల్లి, ఘట్కేసర్ ప్రాంతాలలో అగ్రస్థానాన నిలిచారు. అలాగే 9.8 జిపిఎ 30 మంది, 9.7ను 23 మంది, 9.5ను 07 మంది, 9.3ను 22 మంది, 9.2ను 19 మంది, 9.0 ను 15 మంది విద్యార్థులు సాధించడం తోపాటు మొత్తంగా 161 మంది విద్యార్థులు 9.0 జిపిఎ ఆపై సాధించి ప్రగతి పథాన నిలిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను డైరెక్టర్లు కె. విజయసేనా రెడ్డి, కె. శ్రీనివాస్ రెడ్డి, యం. నరేంద్రనాథ్, యం. నరసింహారావు సత్కరించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి సహకరించిన అధ్యాపక బృందాన్ని, సహాయక సిబ్బందిని అభినందించారు. ఉత్తమ ఫలితాలు సాధించడానికి నిర్దిష్ట పాఠ్య ప్రణాళిక, సంగ్రహణాత్మక మూల్యాంకనం, క్రమశిక్షణతో కూడిన విద్యే మూలకారణం అని పేర్కొన్నారు.




# ఎవరెన్ని కుట్రలు చేసిన కాంగ్రెస్ గెలుపు ఖాయం

- మేడ్చల్ మున్సిపాలిటీలో భారీ ర్యాలీ, కార్నర్ మీటింగ్
- ప్రజలు ఆశీర్వదిస్తే సేవకురాలిగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా - సునీత మహేందర్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**

ఎవరెన్ని కుట్రలు చేసినా మల్కాజిగిరి పార్లమెంట్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపును ఆపలేరని కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మున్సిపాలిటీలో ఎంపీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మేడ్చల్ పట్టణంలోని పలు కాలనీల మీదుగా వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వివేకానంద విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ లో సునీతా మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గత బిఆర్ఎస్ హయాంలో మల్కాజిగిరి పార్లమెంట్ సెగ్మెంట్ లో జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలు తనను గెలిపోయిస్తే ఈ ప్రాంత అభివృద్ధికి సేవకురాలిగా పని చేస్తానని ఆమె అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉందని ప్రజలు మల్కాజిగిరి ఎంపీగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే అభివృద్ధికి మార్గం సులభం అవుతుందన్నారు. జిల్లా పరిషత్ చార్ పర్సన్ గా తను చేసిన అభివృద్ధి శిలాఫలకంపై ఇంకా ఉన్నాయని గుర్తు చేశారు. ప్రచారంలో ఎక్కడికి వెళ్లినా ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. మల్కాజిగిరిలో కాంగ్రెస్ విజయం





ఖాయమైందాని అది తట్టుకోలేని బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు.ఎవరు ఎన్ని చేసిన కాంగ్రెస్ గెలుపు పక్క అన్నారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి మల్కాజ్గిరి అభివృద్ధికి తోడుపడలని కోరారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, సీనియర్ నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, వైస్ చైర్మన్ రమేష్, కౌన్సిలర్లు భవాని రాఘవేంద్ర గౌడ్, చాపరాజు, మణికంత, సాయి, మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మల్లేష్ గౌడ్, శంకర్, యూసుఫ్, భూషణం, మధుకర్, శ్రావణ్, స్వామి యాదవ్, సాటే నరేందర్, బల్ రెడ్డి, పోచయ్య, రంజిత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.




## జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలల వెండి పథకంతో మెరిసిన ఎంజేపీ ఆణిముత్యం

**జయభేరి, దేవరకొండ :**

విద్యార్థులు చదువుతో పాటు క్రీడాల్లో రాణించాలని మహాత్మ జ్యోతి రావు పులే బీసీ గురుకుల బాలుర జూనియర్ కళాశాల (ఎంజేపీటీబీసీఆర్ జేసి) కొల్లిముంతల్ పహడ్ ప్రిన్సిపాల్ రజిత అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి జూనియర్ సాఫ్ట్ బాల్ సౌత్ జోన్ పోటీలలో తెలంగాణ టీమ్ తరుపున పాల్గొని ప్రణీత్ కుమార్ వెండి పథకం సాధించాడని అన్నారు. ఈ నెల 28నుండి 30 వరకు కర్ణాటక రాష్ట్రం టుంకూరు పట్టణంలో జరిగిన 3వ జాతీయస్థాయిలో పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రణీత్ కుమార్ తమ ఎంపీసీ మొదటి సంవత్సరంని చదువుతున్నాడని ప్రిన్సిపాల్ రజిత శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం NIS సాఫ్ట్ బాల్ కోచ్ దాసరి పృథ్వీ రాజ్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ సోమంజీర్, డిప్యూటీ వార్డెన్ వెంకటరమణ, వ్యాయమ ఉపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అంజయ్య కాలనీలో బీజేపీ ఇంటింటి ప్రచారం



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలోని అంజయ్య కాలనీ 89 బూతులో బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని గెలిపించి మరోసారి నరేంద్ర మోడీ ని ప్రధానిగా చేయాలని ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నారాయణదాసు చండీశ్వర్, మీడియా కన్వీనర్ రెడ్డి శంకర్ ఫోటో స్టూడియో అర్థం రమేష్, ఇరుగదేళ్ల శ్రీను, నాగేంద్ర, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మీ ఇంటి ఆడపడుచును ఆదరించండి

- గుండ్లపోచంపల్లిలో భారీ రోడ్డుషో, కార్నర్ మీటింగ్..
- అందరికి అందుబాటులో ఉండి ఐదేళ్లు అభివృద్ధి చేస్తా..
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను నమ్మితే మోసపోతారు..
- మల్కాజిగిరి కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేంధర్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**



మీ ఇంటి అడవుడుచుని ఆశీర్వదించి గెలిపించే బాధ్యత మల్కాజిగిరి ప్రజాలదే అని మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేంధర్ రెడ్డి అన్నారు. మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో నిర్వహించిన రోడ్ షో, కార్నర్ మీటింగ్ లో నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ వజ్రేశ్ యాదవ్ తో కలిసి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు గెలిపిస్తే 5 ఏళ్ళు సేవకురాలిగా పనిచేస్తానని, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజా సమస్యలపై తనకు సంపూర్ణమైన అవగాహన ఉందని, రంగారెడ్డి జడ్పి చైర్ పర్సన్ గా ఈ ప్రాంతం అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు. తను ఉమ్మడి రంగారెడ్డి చైర్ పర్సన్ గా ఈ ప్రాంతా అభివృద్ధికి తాను వేసిన శిలాఫలకాలు సాక్షంగా కనిపిస్తున్నాయని అన్నారు. మీ ఇంటి ఆడపడచుగా తనను ఆదరించాలని కోరారు. ఎక్కడ వెళ్లిన మహిళలు తనకు హారతులు ఇచ్చి స్వాగతం పలుకుతున్నారని చెప్పారు. తన విజయం ఖరారు కావడంతో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటై కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఎంపీగా తనకు అవకాశం ఇస్తే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో పెద్ద మొత్తంలో నిధులు తీసుకు వచ్చి అభివృద్ధికి బాటలు వేస్తానని ఆమె పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మేరకు ఆరు గ్యారెంటిలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజ్ సంక్షేమం కోసం పని చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ సర్కారు ఏర్పాటు తధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, రాష్ట్ర నాయకుడు నక్క ప్రభాకర్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు కౌన్సిలర్ సాయిపేట శ్రీనివాస్, కౌన్సిలర్లు శ్రీలత శ్రీనివాస్ రెడ్డి, రాజకుమారి సుధాకర్, మాజీ సర్పంచ్ లు భేరి ఈశ్వర్, బండారి నరేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్ ముదిరాజ్, నాయకులు గడిలా కృష్ణారెడ్డి, బాపురెడ్డి, దొడ్ల మోహన్, కావేరి శేఖర్, సురేష్ రెడ్డి, మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ మోసపూరిత హామీలకు ప్రజలు బుద్ధిచెబుతారు

- గుండ్లపోచంపల్లి ప్రచారం జోరు పెంచింన బిఆర్ఎస్ నాయకులు..
- ఇంటిని ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ సీనియర్ నేత మద్దుల శ్రీనివాస్ రెడ్డి

**జయభేరి, మేడ్చల్ :**



మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే సమయం ఆసన్నమైందాని గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మద్దుల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5, 14, 15 వార్డులో మల్కాజిగిరి బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో రాష్టాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో కేసీఆర్ అమలు చేసిన పథకం అందని ఇల్లు లేదని గుర్తు చేశారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో మాజీ సీఎం కేసీఆర్ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి పనులు మల్కాజిగిరి నుండి రాగిడి లక్ష్మారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు మతాలు, రిజర్వేషన్ల పేరిట రాజకీయాలు చేస్తూ ఎంపీ ఎన్నికల్లో గెలవాలని చేస్తున్నాయని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ ప్రజల సంక్షేమం కోసమని బిఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలు చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల గొంతు ఢిల్లీలో వినిపించాలన్నా, ఇక్కడి సమస్యలు తీరలన్నా బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు భేరి బాలరాజు, అమరం హేమంత్ రెడ్డి, అమరం జైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, నాయకులుజనార్ధన్ రెడ్డి, సాయిపేట యాదగిరి, సొంగారి సత్తిరెడ్డి, జిత్ రెడ్డి, బండారి శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, డప్పు నర్సింగ్, డప్పు మహేష్, భానుచందర్, ప్రవీణ్ రెడ్డి, దగిల్లా నర్సింగ్ రావు, డప్పు మల్లికార్జున్, తదితరులు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

- కాంగ్రెస్, బీజేపీ లకు ఈ ఎన్నికల ద్వారా తగిన గుణపాఠం చెప్పాలి - ఎంపిపి ఎల్లుబాయి బాబు

**జయభేరి, ఏప్రిల్ 30:**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారం విస్తృతంగా కొనసాగుతుంది. ప్రచారం లో భాగంగా మేడ్చల్ జిల్లా లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎంపిపి ఎల్లుబాయి బాబు, యూత్ అధ్యక్షుడు బి. నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ సరసం మోహన్ రెడ్డి, వంగ వెంకట్ రెడ్డి, హనుమాన్ దాస్, నర్సింగ రావు, సీనియర్ నాయకులు కలికోట ప్రభాకర్, రవిందర్ లు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాలకు తూట్లు పొడుస్తుందని ఆరోపించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ లకు తగిన గుణపాఠం చెప్పాలని, అదేవిధంగా బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు.



## కరెంట్ కోతలతో అల్లాడుతున్న రైతులు

- కరెంట్ కష్టాల నుండి గట్టెక్కించాలని ముఖ్యమంత్రి కి పోస్ట్ కార్డుల ద్వారా విన్నపం



**జయభేరి, ఏప్రిల్ 30:**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కరెంట్ కోతలతో అల్లాడుతున్నామని మేడ్చల్ జిల్లా మూడు చింతల పల్లి మండలం నారాయణపూర్ గ్రామ రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు వారు పోస్ట్ కార్డుల ద్వారా తమ బాధను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విన్నవించుకున్నారు . విద్యుత్ కోతలతో వేసిన పంటలు ఎండుముఖం పడుతున్నాయని, వాపోతున్నారు. అప్పులు చేసి పెట్టుబడులు పెట్టామని, ప్రస్తుతం విధిస్తున్న కరెంట్ కోతల వల్ల పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి స్పందించి తమ కష్టాలు తీర్చాలని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చందుపట్ల విష్ణువర్ధన్ రెడ్డి, మూడు చింతలపల్లి బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్లేష్ గౌడ్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా తూముకుంట, మూడు చింతల పల్లి గ్రామాల్లో పోలీసుల కవాతు - సైబరాబాద్ డీసీపీ నితిక పంథ్



**జయభేరి, ఏప్రిల్ 29 :**

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సైబరాబాద్ డీసీపీ నితిక పంథ్ ఆదేశాల మేరకు పేట్ బషీరాబాద్ ఏసీపీ రాములు, శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్, ఎస్సైలు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది కలిసి తుంకుంట , మూడు చింతల పల్లి గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మరియు ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని వారికి అవగాహన కల్పించారు. అదేవిధంగా ఏమైనా సమస్యలు తలెత్తిన తక్షణమే సమాచారం అందించాలని వారు సూచించారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణం లో జరిగేందుకు అందరూ సహకరించాలని వారు కోరారు.

## పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పురపాలక సంఘం ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద పురపాలక సంఘం వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. వేసవి కాలం దృష్ట్యా పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బంది పడకుండా ఇట్టి చలివేంద్రంలను ఏర్పాటు చేసినట్లు కమీషనర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. వీరి వెంట అసిస్టెంట్ ఇంజనీర్ రాజు, మునిసిపల్ సిబ్బంది నీల రవికుమార్, యాద రమాకాంత్, సుధాకర్, ఇద్దయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎస్ ను వదలని సైబర్ కేటుగాళ్లు

**హైదరాబాద్, ఏప్రిల్ 30:**

సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. తమకు పనికొచ్చే ఏ ఒక్క మార్గాన్ని వదలట్లేదు. టెక్నాలజీని ఉపయోగించి జనాలను నిలువు దోపడీ చేసేస్తున్నారు. వాట్సాప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం అనే తేడా లేకుండా సోషల్ మీడియా ఫ్లాట్ఫామ్లలో ఫేక్ ప్రొఫైల్స్ క్రియేట్ చేస్తూ అమాయకుల జీవితాలు నెట్టింట అమ్మకానికి పెట్టేస్తున్నారు. అయితే.. ఈ ఇబ్బందులు సామాన్యులకే కాదు సెలబ్రెటీలు, రాజకీయ నేతలుతో పాటు పోలీసు ఉన్నతాధికారులకు కూడా తప్పడం లేదు. గతంలో కొంతమంది సైబర్ నేరగాళ్లు ఐఏఎస్, ఐపీఎస్ల ఫోటోలు, పేర్లు వాడుకొని.. బెదిరించి డబ్బు దోచుకున్న ఘటనలు జరిగాయి. తాజాగా అలాంటి ఘటనే.. తెలంగాణ సీఎస్ శాంతికుమారికి ఎదురైంది.తెలంగాణ సీఎస్ శాంతి కుమారి తన పేరు, ఫొటోతో.. పలువురికి ఫేక్ కాల్స్ చేస్తున్నారు సైబర్ మోసగాళ్లు. ఈ విషయాన్ని తెలుసుకున్న శాంతికుమారి.. వెంటనే సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించారు. +9779844013103 ఫోన్ నెంబర్తో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు.. ఇటీవల కొందరికి కాల్స్ చేస్తున్నారని తెలంగాణ స్టేట్ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు శాంతి కుమారి ఫిర్యాదు చేశారు. తన పేరుతో ఫేక్ కాల్స్ చేస్తున్నవారిని వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని సీఎస్ శాంతి కుమారి కోరారు. కేసు నమోదు చేసుకున్న టీఎస్సీఎస్బీ ఫేక్ కాల్స్ చేసినవారిని కనిపెట్టే పనిలో పడ్డారు.గతంలో కూడా అంజనీ కుమార్తో పాటు పలువురు పోలీసు ఉన్నతాధికారుల ఫొటోలు, పేర్లతో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేసి డబ్బులు డిమాండ్ చేశారు. ఫేక్ కాల్స్ చేసి.. కొందరిని బెదిరింపులకు పాల్పడ్డ ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. కాగా.. ఇప్పుడు ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న ఒక సీఎస్ను కూడా కేటుగాళ్లు వదలకపోవటం సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఇలాంటి వాటిపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని.. ఉన్నతాధికారుల పరిస్థితే ఇలా ఉంటే.. ఇక సామాన్యుల పరిస్థితి ఏంటని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే.. ఇలాంటి ఫేక్ కాల్స్ కానీ, సైబర్ నేరగాళ్ల కదలికలు కానీ గుర్తించినప్పుడు అప్రమత్తంగా ఉండి.. ఎలాంటి వివరాలు ఇవ్వకుండా.. వెంటనే తమను సంప్రదించాలని... పోలీసులు సూచిస్తున్నారు.

# మొబైల్ లో పోలింగ్ లోకేషన్



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:**

దేశవ్యాప్తంగా 2024 లోక్సభ ఎన్నికల హడావుడి కనిపిస్తోంది. ఇప్పటికే రెండు దశల పోలింగ్ ప్రక్రియ ముగిసింది. ఇక తెలుగు రాష్ట్రాల్లో కూడా.. త్వరలోనే ఎన్నికల హడావుడి జోరందుకోనుంది. మే 13న.. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు.. తెలంగాణలో కూడా లోక్సభ ఎన్నికల పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో.. ఓటింగ్ కోసం కేటాయించిన పోలింగ్ బూత్ను ఎలా గుర్తించాలో తెలుసుకోవడం చాలా ముఖ్యం. ఆ వివరాలను ఇక్కడ తెలుసుకోండి..సాధారణంగా ఓటర్ ఐడీ కార్డు అని పిలిచే ఎలక్షన్ ఫోటో ఐడీ కార్డు (ఈపీఐసీ).. భారత ఎన్నికల సంఘం (ఇసిఐ) జారీ చేసిన ప్రత్యేకమైన 10 అంకెల ఆల్ఫాన్యూమెరిక్ కోడ్ను కలిగి ఉంటుంది. ఈ కోడ్ మీ ఓటరు రిజిస్ట్రేషన్ స్టేటస్ని రుజువుగా పనిచేస్తుంది. ఇది.. మీ ఓటర్ ఐడీ కార్డు ముందు భాగంలో ప్రముఖంగా కనిపిస్తుంది. ప్రత్యామ్నాయంగా నేషనల్ ఓటర్స్ సర్వీస్ పోర్టల్ (ఎన్వీఎస్పీ) నుంచి కూడా దీనిని పొందవచ్చు.ఈపీఐసీ నెంబర్ని ఆన్లైన్లో పొందేందుకు.. ఎన్వీఎస్పీ అధికారిక పోర్టల్లోకి వెళ్లండి. సర్వీస్ సెక్షన్ని చూడండి. సెర్చ్ బై డీటెల్స్ లేదా సెర్చ్ బై మొబైల్ ఆపన్షన్స్ మీకు కనిపిస్తాయి.సెర్చ్ బై డీటెల్స్ ఆప్షన్ని ఎంచుకుంటే.. మీ బేసిక్ వివరాలను ఎంటర్ చేయాల్సి ఉంటుంది. క్యాప్చా కోడ్ ఎంటర్ చేసి, సెర్చ్ కొడితే.. మీ ఈపీఐసీ కోడ్ కనిపిస్తుంది. లేదా.. సెర్చ్ బై మొబైల్ ఆప్షన్ని ఎంజుకుంట.. మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్ ఎంటర్ చేసి క్యాప్చా కోడ్ ఇవవాలి. సెండ్ ఓటీపీ బటన్ ప్రెస్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్కి ఓటీపీ వస్తుంది. అది ఎంటర్ చేస్తే.. మీ ఈపీఐసీ నెంబర్ కనిపిస్తుంది.ఈపీఐసీ నెంబర్ వచ్చిన తర్వాత..electoralsearch.eci.gov. వెబ్సైట్లోకి వెళ్లండి. మీ ఈపీఐసీ కోడ్తో పాటు రాష్ట్రం పేరు, క్యాప్చా కోడ్ని ఎంటర్ చేయండి. సెర్చ్ మీద క్లిక్ చేయండి. మీ బోలింగ్ బూత్ వివరాలు స్క్రీన్ మీద కనిపిస్తాయి. ఇలా.. 2024 లోక్సభ ఎన్నికలు, 2024 ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కోసం మీ పోలింగ్ బూత్ వివరాలను ముందే తెలుసుకుని.. ప్లాన్ చేసుకోండి. ఓటు వేసేందుకు పోలింగ్ బూత్కు వెళ్లేదప్పుడు.. మీ ఓటర్ ఐడీ లేదా ఆధార్ కార్డు తీసుకెళ్లడం మర్చిపోకండి. 2024 లోక్సభ ఎన్నికలు 7 దశల్లో జరగనున్నాయి. ఫలితాలు.. జూన్ 4న వెలువడనున్నాయి. ఆంధ్ర ప్రదేశ్ ఫలితాలు కూడా అప్పుడే బయటకి వస్తాయి.

# రియాక్టర్ పేలి వ్యక్తి మృతి

**మేడ్చల్:**

మేడ్చల్ జిల్లా కీసర పోలీస్ స్టేషన్ పరిధి అంకిరెడ్డిపల్లి గ్రామం సాల్వో ఎక్సప్లోసివ్ కెమికల్ కంపెనీ లో ప్రమాదవశాత్తు కెమికల్ రియాక్టర్లు పేలి వ్యక్తి మృతి చెందాడు. అంకిరెడ్డిపల్లి గ్రామ పరిధిలోని సాల్వో ఎక్సప్లోజివ్ కంపెనీ లో గత కొద్ది కాలంగా పని చేస్తున్న సోను కుమార్ 23 సం"లు పేలుడు ప్రమాదంలో మృతి చెందాడు.సోను కుమార్ స్వస్థలం బిహార్ రాష్ట్రానికి చెందిన అస్సంపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మీడియాను లోపలకి అనుమతించలేదు. సంఘటన స్థలం లో మృతుడి ఆనవాలు కూడ లభించని పరిస్థితి నెలకొంది. ఎక్స్ పెయిర్ అయిన రియాక్టర్ల ను మార్చకుండా ఉపయోగించినట్లు అనుమానిస్తున్నారు.

# అందరి చూపు హస్తం వైపే..!

తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో గ్రాండ్ ఓల్డ్ పార్టీగా పేరున్న కాంగ్రెస్ సత్తా చాటబోతుందా..? గత అసెంబ్లీ ఎన్నికల మాదిరిగా మరోసారి మ్యాజిక్ రిపీట్ చేయబోతుందా? సీఎం రేవంత్ క్రేజ్ మళ్లీ వర్కవుట్ అయ్యేనా..? అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. 2024 లోక్ సభ ఎన్నికలను ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఎన్నికల పోరు రసవత్తరంగా మారే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు మినహాయిస్తే కాంగ్రెస్ సత్తా చాటే అవకాశం ఉందనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే పలు సర్వేలు కూడా కాంగ్రెస్ విజయాన్ని లెవనెత్తి చూపుతుండటంతో అందరి చూపు హస్తం వైపు పడుతోంది. అయితే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ మొత్తం 17 స్థానాలకుగానూ కనీసం 14 స్థానాలు కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో దిగబోతోంది. ఒకవైపు బీఆర్ఎస్ అవినీతి, బీజేపీలో నాయకత్వం లోపం, బలమైన అభ్యర్థులు లేకపోవడం లాంటివి కాంగ్రెస్ కు వరంగా మారే అవకాశాలున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి ప్రధాన కారణాలను విశ్లేషిస్తే...



**జయభేరి, హైదరాబాద్ :**

ఉద్యమ పార్టీగా పేరున్న బీఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయి ప్రతిపక్ష పార్టీకి పరిమితమైంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని అవినీతి, సిట్టింగ్ ఎమ్మెల్యేలపై అవినీతి ఆరోపణలు.. కేసీఆర్ నియంత పోకడ లాంటి కారణాలు బీఆర్ఎస్ పార్టీని తీవ్రంగా దెబ్బతీసాయి. అయితే ఒకవైపు ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలు, మరోవైపు ముఖ్య క్యాడర్ కాంగ్రెస్ లో చేరుతుండటంతో పార్లమెంట్ ఎన్నికల ముందట దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతుంది బీఆర్ఎస్. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ పార్టీపై ఊహించనివిధంగా అవినీతి ఆరోపణలు వ్యక్తంకావడం, అవన్నీ ప్రజల్లో పార్టీ పై విశ్వాసం కోల్పోయేలా చేయడంతో పార్లమెంట్ ఎన్నికల్లో కనీసం ఒక్క సీటు అయినా దక్కించుకుంటుందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఉద్యమ నేత, బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ సైతం వలసలను ఆపలేకపోవడం, ఏమాత్రం చాణక్యం ప్రదర్శించకపోవడం తేటతెల్లమైంది. ముఖ్యంగా ఎమ్మెల్సీ కవిత లిక్కర్ స్కామ్ లో అరెస్టు కావడం లాంటి బీఆర్ఎస్ లోపాలు కాంగ్రెస్ కు వరంగా మారబోతున్నాయి.

అయితే గత అసెంబ్లీ ఎన్నికల్లో పీపీసీ చీఫ్ హోదాలో రేవంత్ తెలంగాణ మొత్తం కలియతిరిగి అటు సీనియర్లను, ఇటు జూనియర్లను ఏకతాటిపై తెచ్చి బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ మాత్రమే అని నిరూపిస్తూ తిరుగులేని విజయాన్ని అందించాడు. ఇప్పుడే అదే ఊపుతో పార్లమెంట్ ఎన్నికల్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందకు సిద్ధమవుతున్నాడు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ లో చేరుతుండటంతో.. కేవలం 100 రోజుల్లో రేవంత్ ఆరుగ్యారంటీలను అమలు చేస్తుండటం కాంగ్రెస్ పార్టీకి మరింత ప్లసుగా మారనుంది. అధికారంలోకి వచ్చిన రోజే రేవంత్ సర్కారు మహిళల కోసం ఫ్రీ బస్సు సౌకర్యం, రుణమాఫీపై కీలక ప్రకటన, ఇందిరమ్మ ఇల్లు, జాబ్ క్యాలెండర్ లాంటి ముఖ్య హామీలను దృష్టిసారిస్తూ తెలంగాణ ప్రజలను ఆకట్టుకున్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయన కనీసం 14 సీట్లు గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకనుగుణంగా రేవంత్ అడుగులు వేస్తూ ప్రచార పర్వంలో దూసుకుపోతున్నారు. అయితే గత ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రేటర్ హైదరాబాద్ మినహా జిల్లాలో మంచి మెజార్టీ సాధించింది. సరిగ్గా ఇదే అంశంపై దృష్టి సారిస్తూ పార్లమెంట్ ఎన్నికల ముందు గ్రేటర్ లో సత్తా చాటాలని భావిస్తూ ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ తో పాటు కేకేలాంటి కీలక నేతల తనవైపు తిప్పుకొని సక్సెస్ కాగలిగారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ ప్రభుత్వం హైదరాబాద్ తో పాటు రంగారెడ్డి లోక్ సభ స్థానాలను దక్కించుకునేందుకు తనదైన వ్యూహం కనబర్చారు. ఇప్పటికే ఖమ్మం, నల్లగొండ, మహబూబ్ నగర్, వరంగల్ లాంటి ప్రాంతాల్లో బలంగా ఉన్న కాంగ్రెస్ గ్రేటర్ తో పాటు రంగారెడ్డి పై గురి పెట్టడంతో ఈ సారి మెజార్టీ స్థానాలు దక్కించుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. అయితే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘోరంగా ఓడిపోవడం బీజేపీకి కలిసి వచ్చింది. అయితే ఆ పార్టీ ఇప్పుడు తెలంగాణలో కనీసం ప్రతిపక్ష హోదనైనా దక్కించుకోవాలని ప్రయత్నాలు చేస్తోంది. అందులో భాగంగానే కవితను అరెస్ట్ చేసి సంచలన నిర్ణయం తీసుకుంది. అయినా బీజేపీ గ్రాఫ్ ఏమాత్రం పెరగలేదని చెప్పక తప్పదు. తెలంగాణలో మోడీ మేనియా పనిచేయకపోవడం, పసుపు బోర్డు, ముఖ్య రైల్వే స్టేషన్లు, ఉక్కు కారాగారం లాంటి ఏర్పాటుకు ముందుకు రాకపోవడం ఆ పార్టీకి మరింత మైనస్ గా మారే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆ పార్టీ 4 లేదా 5 స్థానాల్లో తప్ప ఎక్కడా అభ్యర్థులు లేకపోవడంతో పక్క చూపులు చూడాల్సి వస్తోంది. అయితే బీఆర్ఎస్ తో పోల్చిస్తే బీజేపీకి ఈఎన్నికల్లో కొంత ప్రభావం చూపే అవకాశం ఉండటంతో నాలుగైదు సీట్లు గెలుచుకునే అవకాశాలున్నాయి. అయితే కవిత అరెస్ట్ అయినా బీజేపీ బీ టీం బీఆర్ఎస్ పార్టీ అని ప్రచారం తెలంగాణవాదుల్లో ఉండటం.. సరిగ్గా ఇదే విషయమై సీఎం రేవంత్ ప్రస్తావిస్తూ బీఆర్ఎస్, బీజేపీ ఈ ఎన్నికల్లో లోపాయికారిగా ఒప్పందం కుదుర్చుకుందని, బీజేపీకి ఎక్కువ సీట్లు కట్టబెట్టేందుకు ప్రయత్నాలు చేస్తుందని సీఎం రేవంత్ నొక్కి చెప్పడం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఈ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల కంటే కాంగ్రెస్ కు గెలుపుఅవకాశాలున్నాయని సర్వేలతో పాటు సామాన్య ప్రజల్లో బలమైన అభిప్రాయం ఉంది.



**బాలు జాజాల**
ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

# ఆ ఐదు నియోజకవర్గాల్లో బస్సు ఎందుకు మిస్సు

**హైదరాబాద్, ఏప్రిల్ 30 :**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బస్సు యాత్ర పేరిట జనంలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పోయిన పరువును లోక్ సభ ఎన్నికల్లో నిలుపుకోవాలని జనానికి చేరువయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ను అత్యధిక స్థానాల్లో గెలిపించి తన నాయకత్వంలో ఇంకా పస తగ్గలేదని నిరూపించుకోదలచుకున్నారు. అన్ని రకాలుగా ఈ ఎన్నికలు ఆయనకు ఒక ఛాలెంజ్ అని చెప్పాలి. ఈ గెలుపుతో తానేంటో చూపించాలని భావిస్తున్నారు. తనపైనా, నాయకత్వంపైనా, పార్టీపైనా వచ్చే విమర్శలకు చెక్ పెట్టాలన్న ప్రయత్నంలో ఉన్నారు. అయితే, ఇదంతా నాణానికి ఒక వైపే. నిజానికి సర్వే రిపోర్టుల ఆధారంగా కేసీఆర్ పార్టీ రెండు స్థానాల లోపే పరిమితం అని తెలుస్తోంది. ఇక బస్సు యాత్ర షెడ్యూల్లో కేసీఆర్ కొన్ని నియోజకవర్గాలను టచ్ చేయడం లేదు. దీంతో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని తెలంగాణ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది.మొదటి నుంచి అనుమానిస్తున్నట్లుగా కేసీఆర్ ఈ పార్లమెంట్ ఎన్నికల తర్వాత తన మైండ్ సెట్ మార్చుకోనున్నారని టాక్ వినిపిస్తోంది. పార్లమెంట్ ఎన్నికల ఘట్టం పూర్తి కాగానే లిక్కర్ కేసులో అరెస్ట్ అయిన కవితకు బెయిల్ లభించే సూచన కనిపిస్తోందని రాజకీయ పండితులు చెబుతున్నారు. అంతేకాదు, ఆ తర్వాత బీజేపీలో బీఆర్ఎస్ను విలీనం చేసే ప్రక్రియ ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. రెండోసారి అధికారంలోకి వచ్చాక కేసీఆర్ అండ్ కో చేసిన స్కాములన్నీ కాంగ్రెస్ వెలికి తీయడంతో కేసుల భయం పట్టుకుంది. అందుకే, బీజేపీతో చేతులు కలిపితేనే బెటర్ అనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కేసీఆర్ బీజేపీ బరిలో ఉన్న కొన్ని నియోజకవర్గాలలో నామమాత్రపు అభ్యర్థులను బరిలోకి దింపడమే గాక, తన బస్సు యాత్ర షెడ్యూల్లో ఆ నియోజకవర్గాల జోలికి వెళ్లడం లేదని అంటున్నారు.తెలంగాణకు కేంద్ర బిందువైన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థిగా మాధవీ లత, ఎంఐఎం నుంచి అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ నుంచి మహ్మద్ వలీవుల్లా సమీర్, బీఆర్ఎస్ తరపున గడ్డం శ్రీనివాస్ యాదవ్ బరిలో ఉన్నారు. మాధవీలత తొలిసారి ఎలాంటి రాజకీయ అనుభవం లేకున్నా సీటును సంపాదించుకున్నారు. కేంద్రంలో పెద్దల అండతో ఓటమి ఎరుగని అసదుద్దీన్ను ఢీ కొంటున్నారు. అయితే, ఆమెతో లోపాయికారీగా సహాయసహకారాలను అందించేందుకు బీఆర్ఎస్ తెర వెనుక రాజకీయం నడిపిస్తోందని అంతా అనుకుంటున్నారు. అందుకే, ఈ నియోజకవర్గం కేసీఆర్ బస్సు యాత్ర షెడ్యూల్ లో లేదంటున్నారు.గ్రేటర్ హైదరాబాద్లో రాజకీయంగా సికింద్రాబాద్ లోక్సభ స్థానం చాలా కీలకమైంది. అక్కడ గెలుపు జెండా ఎగురవేయడం కోసం అన్ని పార్టీలు తీవ్రంగా శ్రమిస్తాయి. ప్రధాన పార్టీలు అభ్యర్థులను ముందే ప్రకటించి, ప్రచారంలో దూసుకుపోతున్నాయి. అధికార కాంగ్రెస్ నుంచి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, బీజేపీ తరపున కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి పద్మారావు గౌడ్ బరిలో నిలిచారు. త్రిముఖ పోటీ నెలకొన్న సికింద్రాబాద్లో రాజకీయం రసవత్తరంగా మారింది. గత ఎన్నికలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్ ఈసారి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సికింద్రాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. దానంను ఎలాగైనా ఓడించాలనే కసితో ఉన్న కేసీఆర్ బీజేపీ చీఫ్ కిషన్ రెడ్డిని గెలిపించే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. ఆ ప్రయత్నంలో భాగంగానే కేసీఆర్ బస్సు




యాత్రలో ఈ నియోజకవర్గాన్ని టచ్ చేయడం లేదని వివరిస్తున్నారు. పైగా, మోదీకి కేసీఆర్కు మధ్యవర్తిత్వంగా కిషన్ రెడ్డి పావులు కదుపుతున్నారని అంటున్నారు.హైదరాబాద్ నగరానికి ఆనుకుని ఉన్న ఈ నియోజకవర్గం రాజకీయంగా చాలా స్పెషల్. ఒకసారి ఎంపీగా ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన నేత, ఐదేళ్లు తిరిగేసరికి మరో పార్టీలో జంప్ చేయడం ఆనవాయితీగా మారింది. గతంలోనూ, ఇప్పుడూ ఇదే సీన్ రిపీట్ అవ్వగా ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీల తరపున పోటీ చేస్తున్న వారు కూడా ఒక పార్టీ నుంచి ఇంకో పార్టీలోకి మారిన వారే. జంపింగ్ జపాంగ్ రాజకీయానికి కేరాఫ్గా మారిన నియోజకవర్గమే చేవెళ్ల. బీజేపీ తరపున కొండా విశ్వేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ నుంచి కాసాని జ్ఞానేశ్వర్, కాంగ్రెస్ అభ్యర్థిగా గడ్డం రంజిత్ రెడ్డి పోటీ చేస్తున్నారు. కొండా విశ్వేశ్వరరెడ్డిని గెలిపించే దిశగా కేసీఆర్ అడుగులు వేస్తున్నారని సమాచారం. అందుకే కేసీఆర్ బస్సు చేవెళ్లలోనూ లేకుండా చేశారని రాజకీయ పండితులు ఆరోపిస్తున్నారు.30 లక్షల పైచిలుకు ఓటర్లతో దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గంగా ఉన్న మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానంపై మూడు ప్రధాన పార్టీలు కన్నేశాయి. ఈ నియోజకవర్గాన్ని ఎలాగైనా కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్, బీజేపీ పక్కా వ్యూహంతో ముందుకెళ్తుండగా, బీఆర్ఎస్ వెనుకబడింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచిన ప్రస్తుత సీఎం రేవంత్రెడ్డి ఈ సీటును ఎలాగైనా కాపాడుకోవాలనే పట్టుదలతో ఉన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ స్థానం నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో గట్టి పట్టున్న మాజీమంత్రి పట్నం మహేందర్రెడ్డి భార్య, వికారాబాద్ జడ్పీ ఛైర్ పర్సన్ సునీతా మహేందర్రెడ్డికి టికెట్ ఇచ్చింది. ఇక కారు పార్టీ, మల్కాజిగిరి అభ్యర్థిగా రాగిడి లక్ష్మారెడ్డిని బరిలోకి దింపింది. బీజేపీ ప్రధాన నేత ఈటల రాజేందర్ను మల్కాజిగిరి బరిలోకి దింపింది అధిష్టానం. ఇప్పటివరకు ఇక్కడ కాషాయ జెండా ఎగరకపోవడంతో ఈసారి కచ్చితంగా గెలిచి తీరాలనే కసితో పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయి. ఇక్కడ కూడా లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారని.. కేసీఆర్ బస్సు ఇక్కడ ఆపంది అందుకేనని అంతా అనుకుంటున్నారు.ఆదిలాబాద్ పార్లమెంట్ సీటు ఈసారి అన్ని పార్టీలకు సవాల్గా మారింది. ఆదివాసీ, లంబాడాల వైరం ఎక్కడ తమ కొంప ముంచుతుందోనని ఆందోళనలో ఉన్నాయి పార్టీలు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ మూడు పార్టీలు ఆదివాసీ అభ్యర్థులనే బరిలోకి దించాయి. తమ వర్గానికి ఏ పార్టీ సీటు ఇవ్వకపోవడంపై ఆగ్రహంగా ఉన్నారు లంబాడాలు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఓటర్లు ఒక అభ్యర్థికి ఒక్కసారి అవకాశం ఇస్తే మరో దఫా మరొకరికి పట్టం కడుతున్నారు. ఎస్టీ రిజర్వుడ్గా మారిన తర్వాత ఇప్పటివరకు ఏ పార్టీకి కూడా రెండోసారి గెలిచే అవకాశం దక్కలేదు. కాంగ్రెస్ నుంచి ఎంపీ క్యాండిడేట్గా ఆత్రం సుగుణ పోటీ చేస్తున్నారు. ఆదిలాబాద్ ఎంపీ సోయం బాపురావును కాకుండా బీఆర్ఎస్ నుంచి వచ్చిన గొడం నగేశ్కు కేటాయించడంతో ఆ పార్టీలో విభేదాలు మొదలయ్యాయి. కాంగ్రెస్ నుంచి ఆత్రం సుగుణ, బీఆర్ఎస్ అభ్యర్థి ఆత్రం సక్కు మొదటిసారి బరిలో నిలవగా.. బీజేపీ నుంచి గోడెం నగేశ్ తన అదృష్టాన్ని మరోసారి పరీక్షించుకుంటున్నారు. మొత్తంగా ఈ ఐదు నియోజకవర్గాల్లో కేసీఆర్ బస్సు యాత్ర లేకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. బీజేపీ, బీఆర్ఎస్ కలిసిపోయాయంటూ జరుగుతున్న పరిణామాలను బట్టి జనం తెగ మాట్లాడుకుంటున్నారు.



# ముంబైకి ఏడుపే.. కష్టపడి గెలిచిన లక్నో

## రాణించిన సూపర్ జెయింట్స్ బౌలర్లు

ఐపీఎల్ 17లో చెత్త ప్రదర్శనతో సతమతమవుతున్న ముంబై ఇండియన్స్‌కు మరోసారి భంగపాటు తప్పలేదు. లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన 'లో స్కోరింగ్ థ్రిల్లర్'లో రాహుల్ సేనదే పైచేయి అయింది. లక్నో బౌలర్లు సమిష్టిగా రాణించడంతో.. తొలుత ముంబై నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 144 పరుగులకే పరిమితమైంది. వధేరా 46) ఆ జట్టును ఆదుకున్నాడు. అనంతరం ఛేదనలో లక్నో సైతం కష్టమ్మీదే గెలిచింది. 19.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' స్టోయినిస్ (62) లక్నో విజయంలో కీలకపాత్ర పోషించాడు. లీగ్‌లో పది మ్యాచ్‌లు ఆడిన ముంబై ఏడు ఓటములు, మూడు విజయాలతో 9వ స్థానంలో ఉంది. 57/4. పటిష్టమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న ముంబై పది ఓవర్లకు చేసిన స్కోరు అది. రోహిత్‌శర్మ (4), సూర్యకుమార్ (10), తిలక్ వర్మ (7), పాండ్యా(0) చేతులెత్తేయడంతో 5.2 ఓవర్లకే ముంబై 4 వికెట్లు కోల్పోయి 27 పరుగులు చేసింది. వధేరా ఆచితూచి ఆడి ఆ జట్టును ఆదుకోగా ఆఖర్లో డేవిడ్ (35 నాటౌట్) మెరుపులు మెరిపించకుంటే ముంబై పరిస్థితి మరింత ఘోరంగా ఉండేది.

స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో లక్నో కూడా కష్టంగానే గెలుపు దిశగా సాగింది. తొలి ఓవర్‌లోనే ఆ జట్టు ఓపెనర్ అర్షిన్ కులకర్ణి వికెట్ కోల్పోయింది. కెఎల్ రాహుల్ (28) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. దీపక్ హుడా (18) మళ్లీ విఫలమయ్యాడు. కానీ చెన్నైతో మ్యాచ్‌లో సెంచరీతో చెలరేగిన స్టోయినిస్ లక్నోను మరోసారి ఆదుకున్నాడు. అయితే లక్నో విజయానికి 30 పరుగులు అవసరమనగా అతడు కూడా పెవిలియన్ చేరాడు. బదోని (6) సైతం రనౌట్ అయ్యాడు. కానీ పూరన్ (14 నాటౌట్), కృనాల్ (1 నాటౌట్) గెలుపు లాంఛనాన్ని పూర్తిచేశారు.

**సంక్షిప్త స్కోర్లు**

ముంబై: 20 ఓవర్లలో 144/7 (నెహాల్ 46, డేవిడ్ 35నాటౌట్, మోహ్సిన్ 2/36, నవీనుల్ 1/15) లక్నో: 19.2 ఓవర్లలో 145/6 (స్టోయినిస్ 62, రాహుల్ 28, హార్దిక్ 2/26, నబీ 1/16)



# ఇష్టం వచ్చినట్టుగా డ్యాన్స్ చేసేయండి..

## వ్యాయామాలు చేసేందుకు ఇంట్రస్ట్ లేనివారు డ్యాన్స్ చేయవచ్చు. దీనితో కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.

డ్యాన్స్ అనేది అందరికీ రాదు. కొందరు బీట్‌కు తగ్గట్టుగా డ్యాన్స్ చేస్తే.. కొందరు ఇష్టం వచ్చినట్టుగా ఎగురుతారు. అయితే ఆరోగ్యంగా ఉండేందుకు మీరు ఎలాగైనా డ్యాన్స్ చేయండి.. నో ప్రాబ్లమ్. ఒత్తిడి నుండి ఉపశమనం, కేలరీలను బర్న్ చేయడం, సహజంగా ఫిట్ గా ఉండటానికి డ్యాన్స్ మీకు సాయపడుతుంది. డ్యాన్స్ ద్వారా కలిగే అద్భుతమైన ప్రయోజనాలను తెలుసుకోండి.

డ్యాన్స్ అనేది ఓ కళ. ఇది అందరికీ రాదు. కానీ ప్రతీ ఒక్కరికీ వారి సొంత స్టైల్ ఉంటుంది. అది బాగుంటుందా.. లేదా అనేది తర్వాత విషయం. కానీ డ్యాన్స్ చేయడం అనేది మాత్రం అందరూ చేయాల్సిన పని. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలిలో నృత్యం చేస్తే మీకు మానసికంగానూ, శారీరకంగానూ అనేక ఉపయోగాలు ఉంటాయి.

ఒంటరిగా డ్యాన్స్ చేసినా, ఇతరులతో కలిసి చేసినా మంచిదే. డ్యాన్స్ అనేది సామాజిక సంబంధాలను పెంపొందిస్తుంది. స్నేహ భావాన్ని పెంచుతుంది. బరువును నిర్వహించడానికి, ఒత్తిడి, ఒంటరితనాన్ని అధిగమించడానికి, ఆనందాన్ని పెంచడానికి ఒక మార్గం.

కేలరీలను బర్న్ చేయడానికి, శారీరకంగా చురుకుగా ఉండటానికి నృత్యం ఒక అద్భుతమైన మార్గం. ఇది మీ కండరాలను టోన్ చేస్తుంది. మీ శరీరాన్ని మరింత ఫిట్ గా చేస్తుంది. మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. కేలరీల బర్నింగ్, మొత్తం ఆరోగ్యం పరంగా నృత్యం చేయడం వల్ల కలిగే కొన్ని అద్భుతమైన ప్రయోజనాలు ఇక్కడ ఉన్నాయి.

**కేలరీలను బర్న్ చేస్తుంది**

డ్యాన్స్ సెషన్ వ్యవధిని బట్టి కేలరీలను బర్న్ చేయడానికి డ్యాన్స్ ఒక ప్రభావవంతమైన మార్గం. నృత్యం రకం, మీ బరువు, మీ కదలికల ఆధారంగా కేలరీలు తగ్గుతాయి. ఉదాహరణకు, సల్సా, హిప్ హాప్ లేదా ఏరోబిక్ నృత్యం వంటి శక్తివంతమైన నృత్యాలు తక్కువ వ్యవధిలో ఎక్కువ మొత్తంలో కేలరీలను బర్న్ చేస్తాయి.

**హృదయ ఆరోగ్యం**

నృత్యం మీ గుండెకు మంచిది. రక్త ప్రసరణను మెరుగుపరిచే గొప్ప హృదయనాళ వ్యాయామం. క్రమం తప్పకుండా డ్యాన్స్ చేయడం గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడానికి, రక్తపోటును తగ్గించడానికి ఉపయోగపడుతుంది. మొత్తం హృదయనాళ ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

**కండరాల టోనింగ్**

నృత్యం వివిధ రకాలుగా ఉంటుంది. ఇది వివిధ కండరాలను బాగుచేస్తుంది. మీ శరీరాన్ని టోన్ చేయడానికి, బలోపేతం చేయడానికి సహాయపడతాయి. సల్సా, బాల్రూమ్ నృత్యాలు కాళ్ళు, తుంటి, ఎగువ శరీరంపై పనిచేస్తాయి. మీరు నృత్యం చేస్తున్నప్పుడు తప్పనిసరిగా బ్యాలెన్స్ చేసుకోవాలి. ఇది మెరుగైన కండరాల కోసం ఉపయోగపడుతుంది.

**మూడ్ మెరుగుదల**

డ్యాన్స్ మానసిక స్థితిని పెంచుతుందని, ఒత్తిడి స్థాయిలను తగ్గిస్తుందని తేలింది. శారీరక శ్రమ, లయబద్ధమైన కదలిక, సంగీతం కలయిక మనసుకు మంచిది. ఎండార్ఫిన్లను విడుదల చేస్తుంది. ఇది ఆందోళన, నిరాశ భావాలను తగ్గించడంలో సహాయపడుతుంది.

**ఇతరులతో కలిసిపోవచ్చు**

బాల్రూమ్, సల్సా, ఫిట్‌నెస్ తరగతుల్లో నృత్యం సామాజిక పరస్పర చర్యను కలిగి ఉంటాయి. ఇతరులతో నృత్యం చేయడం సామాజిక సంబంధాలను పెంచుతుంది. కమ్యూనికేషన్ నైపుణ్యాలను మెరుగుపరుస్తుంది.

**బరువు నిర్వహణ**

క్రమం తప్పకుండా నృత్యం చేయడం వల్ల కేలరీలు బర్న్ చేయడం, జీవక్రియను పెంచడం ద్వారా బరువు నిర్వహణకు దోహదం చేస్తుంది. నృత్యం బరువును తగ్గించడానికి సహాయపడుతుంది. మీరు మీ గదిలో ఒంటరిగా నృత్యం చేస్తున్నా, డ్యాన్స్ క్లాస్ తీసుకుంటున్నా లేదా స్నేహితులతో కలిసి డ్యాన్స్ చేస్తున్నా.. ఆనందంగా ఎంజాయ్ చేయండి. నృత్యం అందించే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందండి.



# రగిలిన కార్మిక చైతన్యం సాధించిన విజయమే.. మే డే!

## మే 1న ప్రపంచవ్యాప్తంగా ఉన్న కార్మికులు అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటారు. ఈ ఈ సందర్భంగా సామాజిక న్యాయం, సమానత్వం , ప్రపంచ శ్రామిక శక్తి పురోగతి.. తదితర ప్రగతిశీల సూత్రాలను నిలబెట్టే దిశగా మేడేను జరుపుకోవడంపై దృష్టి సారించాల్సి ఉంది.



ప్రపంచవ్యాప్తంగా 80కి పైగా దేశాల్లో కార్మిక దినోత్సవాన్ని జరుపుకుంటారు, ప్రతి దేశం ఈ రోజును తనదైన ప్రత్యేకమైన రీతిలో జరుపుకుంటుంది. తేదీ మారుతున్నప్పటికీ, కార్మికులను, వారి సహకారాలను గౌరవించడం యొక్క అంతర్లీన ఇతివృత్తం ఒకేలా ఉంటుంది.

కార్మికులు 8 గంటల పనిదినం కోసం నిరసన తెలిపిన కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక కీలక ఘట్టమైన హేమార్కెట్ విజయానికి గుర్తుగా మే 1 ను కార్మిక దినోత్సవంగా ఎంచుకున్నారు.

సామాజిక న్యాయం, అందరికీ గౌరవప్రదమైన పనిని ప్రోత్సహించడానికి 1919 లో ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్ఓ) ను స్థాపించారు. అంతర్జాతీయ కార్మిక ప్రమాణాలను నెలకొల్పడంలో, ప్రపంచవ్యాప్తంగా కార్మికుల హక్కులను ప్రోత్సహించడంలో ఐఎల్ఓ కీలక పాత్ర పోషిస్తుంది.




అనేక దేశాలలో, కార్మిక దినోత్సవాన్ని జాతీయ ప్రభుత్వ సెలవుదినంగా జరుపుకుంటారు, ఇది కార్మికులు తగిన విరామం తీసుకోవడానికి, వారి కుటుంబాలతో సమయం గడపడానికి వీలు కల్పిస్తుంది.

కార్మిక దినోత్సవం రోజు తరచుగా పరేడ్ లు, ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు. కార్మికులు, కార్మిక సంఘాలు తమ డిమాండ్లను వినిపించడానికి, వారి విజయోత్సవాలను జరుపుకోవడానికి సాధారణంగా ఈ రోజును ఎంచుకుంటారు. మేడే రోజున కొన్ని కార్మిక సంస్థలు ధార్మిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తాయి. నిరుపేద కార్మికులు, వారి కుటుంబాలకు ఆహార ధాన్యాలు, దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు విరాళంగా ఇస్తుంటాయి.



మేడే అనేది కార్మికుల వృత్తి జీవితం, వ్యక్తిగత జీవితం మరింత సౌకర్యవంతంగా గడపడానికి అవసరమైన చర్యలను గుర్తించి, ఆ దిశగా కార్యాచరణ ప్రారంభించడానికి అనువైన రోజు. కార్మికులకు న్యాయమైన వేతనాలు, సురక్షితమైన పని పరిస్థితులు సాధించే దిశగా కార్మికులను సమాయత్తం చేసే గొప్ప రోజు ఇది.





## వేసవి సెలవులలో పిల్లలపై దృష్టి పెట్టండి

# ఆ బాధ్యత తల్లిదండ్రులదే!

స్కూల్స్ కు వేసవి సెలవులు ప్రకటించారు. పిల్లలు ఇళ్ల వద్ద ఉంటారు. సెలవుల్లో పిల్లలు ఏం చేస్తున్నారు, వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు దృష్టి పెట్టాలి. ఈతకు వెళ్లడం, మొబైల్ ఫోన్లు అతిగా వాడకుండా, పిల్లల చర్యలపై దృష్టి పెట్టాలని సిద్దిపేట సీపీ అనురాధ తెలిపారు.

వేసవి సెలవుల లో ఎంతో మంది అమాయక విద్యార్థులు ఆకారణంగా ప్రాణాలు పోగొట్టుకొని తల్లిదండ్రులకు కడుపుకోత మిగిలిస్తున్నారని సిద్ధిపేట పోలీస్ కమిషనర్ అనురాధ ఆవేదన వ్యక్తం చేశారు. నేటి బాలలే రేపటి పౌరులని, భవిష్యత్తు భారతావనికి వారె పునాదులని వారిని కంటికి రెప్పలాగా కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడే తల్లిదండ్రులు సెలవు రోజుల్లో పిల్లల రక్షణ పట్ల అప్రమత్తంగా ఉండి ప్రమాదాల బారిన పడకుండా వారిని కాపాడుకోవాలి.

**చెరువుల్లో, బావుల్లో, కుంటల్లో ఈతకు పంపించకూడదు**

'తల్లిదండ్రులకు చెప్పకుండా పిల్లలు ఎక్కడికి వెల్లవద్దని, మిత్రులతో కలిసి ఆడుకుంటూ అటు నుంచి చెరువు వద్దకు, కుంటల వద్దకు పోయి ఈత రాకుండానే ఉత్సాహంతో వాటిలో దిగి ప్రమాదాల్లో పడకుండా చూసుకోవాలి. చెరువుల్లో, బావుల్లో, కుంటల్లో, మడుగులలో పిల్లలను ఈతకు ప్రోత్సహించవద్దు. స్విమ్మింగ్ పూల్ లకు పెద్దలు ఎవరైనా వెంట లేకుండా ఈతకు పంపరాదు. బైకులు, కార్ల తాళాలు వారికి కనపడే విధంగా పెట్టవద్దు. సరదాగా రైడ్ కు వెళ్లివారు ప్రమాదాలకు గురి కావడమే కాక ఇతరుల ప్రాణాలకు హానీ కలిగించకుండా చూడాలి. మొబైల్ ఫోన్లను వాడకుండా చూడాలి. ఒకవేళ మొబైల్ ఫోన్ ఇచ్చినా, వారు ఎవరితో ఛాటింగ్ చేస్తున్నారో గమనిస్తూ ఉండాలి. ఫేస్ బుక్, వాట్సాప్ లాంటి సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత విషయాలు, ఫోటోలు పోస్ట్ చేయవద్దని చెప్పాలి.' సీపీ అనురాధ

**మొబైల్ ఫోన్లో "పబ్జి" లాంటి ఆటలను ఆడకుండా చూడాలి**

మొబైల్ ఫోన్లో ప్రమాదకర, హింస ప్రవృత్తిని ప్రేరేపించే "పబ్జి" లాంటి ఆటలను ఆడకుండా చూడాలని సీపీ అనురాధ సూచించారు. మొబైల్ ఫోన్ లో పిల్లలను ఇష్టం వచ్చినట్లు గేమ్స్, యాప్స్ డౌన్లోడ్ చేయకుండా చూడాలన్నారు. కొన్ని మోసపూరిత యాప్ లను, గేమ్ లను డౌన్లోడ్ చేసుకోవడానికి ముందు మీ ఖాతాలకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని అడిగి మీకు తెలియకుండానే మీ బ్యాంకు ఖాతాలోని డబ్బును కాజేసే ప్రమాదముందన్నారు. అపార్ట్మెంట్లలో ఉండేవారు పిల్లలు లిఫ్ట్ కేబిన్ లోకి ఒంటరిగా పోయి, అందులోని బటన్ లు ఇష్టం వచ్చినట్లు నొక్కి అందులో ఇరుక్కొని ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు.

**సెలవు దినాల్లో పిల్లలకు ఆసక్తి ఉన్న రంగంలో శిక్షణ**

'పిల్లలు ఎక్కువగా తల్లిదండ్రులనే అనుకరిస్తారు. కనుక వారి ముందు ఎవరి గురించి చెడుగా మాట్లాడరాదు. చెడుగా ప్రవర్తించరాదు, కుటుంబ మనస్పర్థలు చర్చించరాదు. వారి భవిష్యత్తు ప్రవర్తనకు మీరే మార్గదర్శకులని మరువరాదు. పిల్లల భవిష్యత్తే మీ లక్ష్యంగా మీరు చేస్తున్న పనులను వారికీ అర్థం అయ్యే రీతిలో చెప్పాలి. తద్వారా మీకు వారి పట్ల ఎంత ప్రేమ ఉందో తెలుసుకొని జాగ్రత్తగా ఉండే అవకాశం ఇవ్వాలి. వేసవి సెలవు దినాల్లో పిల్లలకు ఆసక్తి ఉన్న రంగంలో శిక్షణ ఇప్పిస్తూ, ఇంటిలో ఉన్నప్పుడు సంస్కృతి, సంప్రదాయాలు నైతిక విలువల గురించి తెలియజేస్తుండాలి. గ్యాస్ సిలిండర్లు, ఎలక్ట్రిక్ వైర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, ఫ్రీజ్ ల పట్ల పిల్లలను అప్రమత్తంగా ఉంచాలి. "PREVENTION IS BETTER THAN CURE" అని గుర్తించి, ప్రమాదం జరిగిన తర్వాత బాధపడేకంటే ముందే జాగ్రత్తపడి సంతోషంగా ఉండటం మంచిది' అని సీపీ అనురాధ అన్నారు.



# రీ-సేల్కు ల్యాండ్ మార్క్ యనమల డెవలపర్స్

- ఘనంగా యనమల రియల్ స్టార్ అవార్డ్స్ కార్యక్రమం..
- రియల్ విజేతలకు అవార్డులను అందించిన ప్రముఖ సినీతార, బిగ్బాస్ ఫేం అశ్విని శ్రీ
- కొనిపించడమే కాదు మళ్లీ ఆ ప్రాపర్టీని అమ్మించే భాధ్యత కూడా మాదే..: యనమల డెవలపర్స్ సీఎండీ యనమల రాజు.

**జయభేరి, హైదరాబాద్ :**



ఈ తరం యువతకు రియల్ ఎస్టేట్ మంచి భవిష్యత్గా మారిందని, ఈ రంగంలో ఎన్నో స్ఫూర్తిదాయక వ్యక్తిత్వాలను చూడొచ్చని ప్రముఖ సినీతార, బిగ్బాస్ ఫేం అశ్వినీ శ్రీ తెలిపారు. ప్రముఖ రియల్ సంస్థ 'యనమల డెవలపర్స్' ఆధ్వర్యంలో సోమవారం గచ్చిబౌలిలోని రాడిసన్ హోటల్ వేదికగా ఏర్పాటు చేసిన 'యనమల రియల్ స్టార్ అవార్డ్స్' కార్యక్రమంలో సినీతార అశ్వినీ శ్రీ పాల్గొని ఈ రంగంలో అద్భుతంగా రాణించిన వారికి అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు డా.గంప నాగేశ్వర్ రావు, రియల్ ఎస్టేట్ కోచ్ట్రైనర్ సింగిరెడ్డి నిరంజన్ పాల్గొని రియల్ ఎస్టేట్ ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా యనమల డెవలపర్స్ సీఎండీ యనమల రాజు మాట్లాడుతూ., ప్రస్తుత తరుణంలో రియల్ ఎస్టేట్ అంటే ఎలాగోలా ప్లాట్లు కొనిపించి చేతులు దులుపుకుంటున్నారని, అలా కాకుండా కస్టమర్లను ప్లాట్లు కొనిపించడమే కాకుండా అవసరమైన సమయంలో వారి ప్లాట్లను అమ్మి పెట్టే భాధ్యత కూడా తామే తీసుకుంటున్నామని అన్నారు. ఇలాంటి వినూత్న ప్రయత్నంలో ఇన్వెస్టర్లు, కస్టమర్లకు అత్యున్నత సేవలందిస్తూ వారి భవిష్యత్కు మంచి బాట వేసుకుంటున్న 25 మందిని ఎంపిక చేసి యనమల రియల్ స్టార్ అవార్డ్స్తో సన్మానించామని అన్నారు. నగరంలోని రియల్ ఎస్టేట్ రంగంలో రీసేల్కు ల్యాండ్ మార్క్గా తమ సంస్థ మారిందని, ఈ రంగంలో తమకున్న సుధీర్ఘమైన అనుభవంతో అటు కస్టమర్లకు, తమ సంస్థ వారధులకు ఆర్థిక వెసులుబాటుతో పాటు భవిష్యత్లో లాభాలను చేకూర్చే రియల్ ప్రణాళికలతో ముందుకు పోతున్నామని పేర్కొన్నారు. యనమల డెవలపర్స్ 2050 విజన్లో భాగంగా 10 లక్షల ప్లాట్లు అమ్మడంతో పాటు 20 లక్షల మందికి తోడ్పాటునందిస్తూ, వెయ్యి మంది మధ్య తరగతి కుటుంబాల వారికి కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. తమ ప్రయత్నానికి ఈ అవార్డులే నిదర్శనమని, ఈ విజేతలే సాక్ష్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు రజనీ సాయిచంద్, పులిమామిడి నారాయణ, చొక్కారపు వెంకటరమణ, డా.చంద్రకాంత్ రావు, డా.పద్మజలతో పాటు సంస్థ డైరెక్టర్ యనమల సిరి, ఎండీలు సునీల్ ఆర్య, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.







**యనమల డెవలపర్స్ గురించి:**

రియల్ ఎస్టేట్ మార్కెట్ విలువ కన్నా దాదాపు 30 శాతం తక్కువ ధరకే అత్యంత విలువైన స్థలాలను అందించే లక్ష్యంతో యనమల డెవలపర్స్ సేవలందిస్తుంది. మధ్య తరగతి కుటుంబాల భవిష్యత్కు భరోసాను అందించాలనే ఆలోచనతో వారికి అనువైన ఆఫర్లతో విభిన్న ప్రాజెక్టులను చేపట్టి రియల్ రంగంలో అగ్రగామిగా పునాదులను వేసుకుంది. సంస్థకు వచ్చే లాభాల్లో 5 శాతం వాటాను 'హ్యాప్పీ ఫౌండేషన్' పేరుతో సమాజహితమైన సేవాకార్యక్రమాలను నిర్వహిస్తూ తమవంతు భాధ్యతను నిర్వర్తిస్తున్నారు. రానున్న రెండేళ్లలో రెండు తెలుగు రాష్ట్రలాల్లో రియల్ రంగ అగ్రగామిగా అన్ని రకాల సేవలను అందించడానికి సిద్ధంగా ఉంది.

# వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఆప్తాల్మిక్ అనస్థీషియా అధ్యక్షుడి ఎన్నిక




- హైదరాబాద్కు చెందిన ఎల్వీ ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్లోని సీనియర్ అనస్థీషియాలజిస్ట్ డాక్టర్ రాజా నర్సింగ్ రావు వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఆప్తాల్మిక్ అనస్థీషియా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.
- WCOA సదస్సును 2028లో భారతదేశంలోని హైదరాబాద్లో నిర్వహించబడుతుంది.

**హైదరాబాద్, ఏప్రిల్ 30:**

నగరంలోని సీనియర్ కన్సల్టెంట్ అనస్థీషియాలజిస్ట్ మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ అనస్థీషియాలజిస్ట్స్ (IAPA) తెలంగాణ రాష్ట్రం ప్రెసిడెంట్ అయిన డాక్టర్ రాజా నర్సింగ్ రావు, వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఆప్తాల్మిక్ అనస్థీషియా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక ఇప్పుడే ముగిసిన బ్రెజిల్లోని సావో పాలోలో WCOA వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఆప్తాల్మిక్ అనస్థీషియా జరిగింది. WCOA వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ ఆప్తాల్మిక్ అనస్థీషియా అనేది ఒక అంతర్జాతీయ కార్యక్రమం, ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆప్తాల్మిక్ అనస్థీషియా నిపుణులను ఒకచోట చేర్చి విజ్ఞానం, అనుభవాలు, ఈ ప్రాంతంలోని పురోగతిని పంచుకుంది. ఈ సంవత్సరం ఈవెంట్ లాటిన్ అమెరికాలో అతి పెద్ద అనస్థీషియాలజీ కాంగ్రెస్. ఇది సావో పాలో స్టేట్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలజీ (SAESP)చే నిర్వహించబడింది మరియు జాతీయ, అంతర్జాతీయ



స్పీకర్లు, వర్క్షాప్లు, కేస్ డిస్కషన్లు, సామాజిక కార్యకలాపాలు, మరిన్నింటితో ఉన్నతస్థాయి శాస్త్రీయ కార్యక్రమాన్ని అందించింది. ప్రసంగించడానికి ఆహ్వానించబడిన నలుగురు భారతీయ వైద్యులలో డాక్టర్ రాజా నర్సింగరావు ఒకరు.

WOCA తరపున SAESP ప్రపంచం నలుమూలల నుండి అనుభవజ్ఞులైన సీనియర్ ఆప్తాల్మిక్ అనస్థీషియాలజిస్టులను ఆహ్వానించింది. WCOA ప్రతి నాలుగు సంవత్సరాలకు నిర్వహించబడుతుంది, పెద్దలు, పిల్లల నేత్ర వైద్య సంరక్షణలో పాల్గొన్న వైద్యులు, అనస్థీషియాలజిస్టు, సర్జన్లలో పరిశోధన, సహకారం, అనుభవ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. వారు భారతదేశం నుండి ఈ సంవత్సరం ఆప్తాల్మిక్ అనస్థీషియా రంగంలో విస్తృతమైన క్లినికల్, పరిశోధన పనితో నలుగురు ప్రముఖ అనస్థీషియాలజిస్టులను ఆహ్వానించారు. వీరిలో డాక్టర్ రాజా నర్సింగరావు, ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్, హైదరాబాద్, డాక్టర్ జైచంద్రన్, శంకర నేత్రాలయ, చెన్నై, డాక్టర్ రేణు సిన్హా, AIMS, ఢిల్లీ, డాక్టర్ ఇందు సేన్, PGI, చండీగఢ్ ఉన్నారు .


డాక్టర్ రాజా నర్సింగ్ భారతదేశంలోని హైదరాబాద్లోని ప్రతిష్టాత్మకమైన ఎల్వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్లో సీనియర్ అనస్థీషియాలజిస్ట్. అతను ఆప్తాల్మిక్ మరియు పీడియాట్రిక్ అనస్థీషియా పట్ల మక్కువ కలిగి ఉన్నాడు. గతంలో విస్తృతమైన పని చేసాడు. అతను అనస్థీషియా సమావేశాలు మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచింగ్ ప్రోగ్రామ్లను నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన అనుభవం ఉన్న విద్యావేత్త. అతను ప్రస్తుతం IAPA ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ పీడియాట్రిక్ అనస్థీషియా, తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా ఎన్నికయ్యారు. శాన్ బ్రెజిల్లోని WOCA సమావేశంలో సింద్రోమ్లు, ఇంట్రాట్రాషియల్ ఇంట్యూబేషన్, లారింజియల్ మాస్క్, బ్రెయిన్ స్టెమ్ రిఫ్లెక్స్, బ్రెయిన్ స్టెమ్ అనస్థీషియా ఉన్న రోగులకు పీడియాట్రిక్ అనస్థీషియా అనే రెండు అంశాలపై తన అపారమైన జ్ఞానాన్ని పంచుకోవడానికి అతను ఆహ్వానించబడ్డాడు. వరల్డ్ కాంగ్రెస్ ఆప్తాల్మిక్ అనస్థీషియా సభ్యులు డాక్టర్ టామ్ ఏకే, డాక్టర్ చంద్ర DR.Oya, డాక్టర్ ఫ్రెడ్రిక్ 2028లో హైదరాబాద్లో తదుపరి WCOA సమావేశాన్ని నిర్వహించాలని కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు డాక్టర్ రాజా నర్సింగరావును ప్రతిపాదించారు. ప్రతిపాదన ఆమోదించబడింది.

# మూవీభేరి




## అదే మంచి నిర్ణయం

కెరీర్ ఆరంభంలో కథానాయిక తాప్సీ పేరు వింటే గ్లామర్ పాత్రలే గుర్తుకొచ్చేవి. దక్షిణాది సినిమాలకు విరామం తీసుకొని పూర్తిగా బాలీవుడ్‌పై దృష్టిపెట్టిన తర్వాతే ఈ భామ ప్రయోగాత్మక కథాంశాల్లో మెప్పించింది. ముఖ్యంగా పింక్, నామ్ షబానా, ముల్క్ వంటి చిత్రాలు ఆమెకు తిరుగులేని గుర్తింపును తీసుకొచ్చాయి. అతి తక్కువ సమయంలోనే హిందీ చిత్రసీమలో మహిళా ప్రధాన చిత్రాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారిపోయింది తాప్సీ. లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ప్రేక్షకులు ఆదరించడం వల్లే తాను బాలీవుడ్‌లో నిలదొక్కుకున్నానని, లేకుంటే పదేళ్ల క్రితమే కెరీర్ ముగిసిపోయేదని తాప్సీ ఇటీవల ఓ ఇంటర్వ్యూలో పేర్కొంది. ఆమె మాట్లాడుతూ 'ప్రేక్షకులు లేడీ ఓరియెంటెడ్ కథలను ఆదరించే ధోరణి క్రమంగా పెరుగుతున్నది. ఇదొక శుభపరిణామం. ది డర్టీ పిక్చర్, కహానీ, క్వీన్ లాంటి సినిమాలు మహిళా ప్రధాన కథలను ఎంచుకోవడానికి ప్రేరణనిచ్చాయి. ఇండస్ట్రీలో నేను సక్సెస్ కాగలననే నమ్మకాన్ని ఇచ్చాయి. 'పింక్' చిత్రంతో కథల ఎంపికలో నా పంథా మార్చుకున్నా. నా కెరీర్‌లో అదే అత్యుత్తమ నిర్ణయం. అప్పటి నుంచే నటిగా నా ప్రతిభ ప్రపంచానికి తెలిసింది' అని చెప్పింది. ప్రస్తుతం తాప్సీ హిందీలో మూడు చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.



## పుష్పరాజ్ మేనియా షురూ

దేశవ్యాప్తంగా 'పుష్ప 2' మేనియా మొదలైంది. సరికొత్త అప్‌డేట్‌లను అందిస్తూ చిత్ర బృందం ప్రచారంలో జోరు పెంచింది. సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ ఎమోషనల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ఆగస్ట్ 15న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. విడుదలకు ఇంకా మూడు మాసాలకుపైగా సమయం ఉండటంతో ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ అభిమానుల్లో ఉత్సుకతను పెంచుతున్నది. మ్యూజిక్ ప్రమోషనల్‌లో భాగంగా 'పుష్ప..పుష్పరాజ్' అంటూ సాగే తొలి లిరికల్ వీడియోను నేడు విడుదల చేయబోతున్నారు. ఈ సందర్భంగా మంగళవారం కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో అల్లు అర్జున్ మాస్ గెటప్‌లో దర్శనమిస్తున్నారు. దేవిశ్రీప్రసాద్ స్వరాలందించిన ఈ సినిమా గీతాలు తొలిభాగం తరహాలోనే సంగీత ప్రియులను ఉర్రూతలూగిస్తాయని మేకర్స్ చెబుతున్నారు. రష్మిక మందన్న, ఫహాద్ ఫాజిల్, ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ: మిరోస్లా క్యూబో బ్రోజెక్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, నిర్మాతలు: నవీన్ ఏర్నేని, వై.రవిశంకర్, కథ, కథనం, దర్శకత్వం: సుకుమార్.బి.



## 'దేవకీ నందన వాసుదేవ' ఫస్ట్ సింగిల్ ఏమయ్యిందే..

'హీరో' చిత్రంతో సక్సెస్ ఫుల్ గా ఎంట్రీ ఇచ్చిన సూపర్ స్టార్ కృష్ణ మనవడు, సూపర్ స్టార్ మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రస్తుతం గుణ 369 ఫేమ్ అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో 'దేవకీ నందన వాసుదేవ 'చేస్తున్నారు. హనుమాన్ ఫేమ్ క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథ అందించారు. ప్రముఖ రచయిత సాయి మాధవ్ బుర్రా డైలాగ్స్ రాస్తున్నారు. లలితాంబిక ప్రొడక్షన్స్‌లో ప్రొడక్షన్ నెం. 1గా ఎన్ఆర్ఐ (ఫిలిం డిస్ట్రిబ్యూటర్) సోమినేని బాలకృష్ణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నల్లపనేని యామిని సమర్పిస్తున్నారు. గతంలో కథానాయకుడి పాత్రను పరిచయం చేసిన టీజర్ సినిమా ప్రిమైజ్ ని ప్రజెంట్ చేసింది. టీజర్ కు చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్ ని కిక్ స్టార్ చేశారు మేకర్స్. ఫస్ట్ సింగిల్ ఏమయ్యిందే ప్రోమోను విడుదల చేశారు. ఇటీవలి కాలంలో అనేక చార్ట్‌బస్టర్ ఆల్బమ్‌లను అందించిన సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో ఆకట్టుకునే బీట్‌లతో అద్భుతమైన పాటని అందించారు. ఈ పాట అశోక్ గల్లా తన లవ్ వారణాసి మానస పట్ల ఆరాధనని చూపుతుంది. ఈ పాటలో అశోక్ గల్లా ఆనందంగా కనిపించగా, వారణాసి మానస అందంగా ఉంది. వీరి జోడి తెరపై ఆకర్షణీయంగా కనిపించింది. పూర్తి సాంగ్ మే3 న విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. గ్రాండ్ ప్రొడక్షన్ డిజైన్‌తో భారీ ఎత్తున తెరకెక్కుతున్న ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల డీవోపీగా పని చేస్తున్నారు. తమ్మిరాజు ఎడిటర్. నటీనటులు: అశోక్ గల్లా, వారణాసి మానస



## అవకాశాలు అందుకే తగ్గాయి

ఒకప్పుడు ఇలియానా అంటే కుర్రకారు కలల సుందరి. ఓ అయిదారేళ్లు తెలుగుతెరపై తన హవా నడిచిందని చెప్పొచ్చు. కానీ ఉన్నట్టుండి తెరమరుగైపోయింది. ఈ విషయంపైనే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో వివరణ ఇచ్చింది ఇలియానా. ' 2006లో నా 'దేవదాసు' విడుదలైంది. అప్పట్నుంచీ ఆరేళ్ల పాటు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీలో నేను బిజీ బిజీ. 2012లో 'బర్ఫీ' రూపంలో బాలీవుడ్ నుంచి పిలుపు వచ్చింది. మంచి అవకాశం.. వదులుకోకూడదని ఓకే చెప్పేశాను. ఆ సినిమా విడుదలై మంచి విజయాన్ని సాధించింది. ఓ విధంగా నేను పరిశ్రమలో వెనుకపడిపోవడానికి కారణం 'బర్ఫీ'నే. ఆ సినిమా విజయం సాధించడం వల్ల, ఇక నేను తెలుగులో నటించనని టాలీవుడ్ దర్శక, నిర్మాతలు ఫిక్స్ అయిపోయారు. దాంతో నాకు రావాల్సిన అవకాశాలు వేరొకరికి వెళ్లిపోయాయి. అందరూ అనుకున్నట్టే బాలీవుడ్‌లో నాకు మంచి అవకాశాలే వచ్చాయి. కానీ, నేను ఏ పాత్ర ఒప్పుకున్నా వంద శాతం ఆ పాత్రకు న్యాయం చేయాలని కోరుకుంటాను. అందుకే.. పాత్రల్ని సెలక్టివ్‌గా ఎంచుకోవడం మొదలుపెట్టాను. ఈ క్రమంలో వచ్చిన మంచి అవకాశాలను కూడా వదులుకున్నా. ఆ సమయంలో నేను వదులుకున్న బాలీవుడ్ సినిమాలు బాగా ఆడి, అందులో నటించిన వాళ్లకు మంచి పేరు తెచ్చాయి. కాలక్రమేణా, బాలీవుడ్‌లో కూడా నాకు అవకాశాలు తగ్గాయి. ఇదంతా తలరాత అంతే.. విద్యాబాలన్, నేను కలిసి నటించిన 'దో ఔర్ దో ప్యార్' చిత్రంతో చాలా విరామం తర్వాత నాకు సక్సెస్ వచ్చింది. ప్రస్తుతం ఆ ఆనందంలో ఉన్నాను.' అంటూ చెప్పుకొచ్చింది గోవాభామ ఇలియానా.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com